RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 236 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, మార్చి,14, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 236 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, March,14, 2026 | PAGES : 8 RS : 4 /-



## నేటి నుంచి పదో తరగతి
# పరీక్షలు

**ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి**
**సకాలంలో కేంద్రానికి చేరుకోవాలన్న అధికారులు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఉమ్మడి జిల్లాలో శనివారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యార్థి భవిష్యత్తుకు తొలి మెట్టుగా భావించే టెన్త్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 13 వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగనున్న వార్షిక పరీక్షలకు ఉమ్మడి జిల్లాలో 37 వేల మంది హాజరు కానున్నారు. నిజామాబాద్ జిల్లాలో 12,244 మంది బాలురు, 12,155 మంది బాలికలు హాజరు కానున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న 6,451 మంది బాలురు, 6,703 మంది బాలికలు కలిపి మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ఈ సారి మార్పులు చోటు చేసుకున్నాయి. గతేడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహా వరుసగా నిర్వహించేవారు. ఈసారి మాత్రం ఒక్కో పరీక్షకు మధ్య 3 నుంచి 5 రోజుల వరకు గడువు పెంచారు. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లిష్, 28న మ్యాథ్స్, ఏప్రిల్ 2న ఫిజిక్స్, 7న బయాలజీ, 13 సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగనున్నాయి. 15, 16 తేదీల్లో ఒకేషనల్ కోర్సు పరీక్షలు నిర్వహించనున్నారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.



## పార్లమెంటులో అనూహ్య
# ఘటన

**సిఇసిని తొలగించాలంటూ ఇండియా బ్లాక్ నోటీసు**

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్షాల కూటమి 'ఇండియా బ్లాక్' పార్లమెంటులో నోటీసు సమర్పించింది. సిఇసిని తొలగించాలంటూ పార్లమెంటులో నోటీసు సమర్పించడం ఇదే మొదటిసారి. 130మంది లోక్‌సభ ఎంపిలు, 63మంది రాజ్యసభ ఎంపిలు ఈ నోటీసుపై సంతకం చేశారు. ఇండియా బ్లాక్‌లో ఆప్ లేనప్పటికీ .. ఈ బిల్లుపై ఆ పార్టీ ఎంపిలు సైతం సంతకం చేశారు. స్వతంత్ర ఎంపిలు కూడా సంతకాలు చేసినట్లు తెలుస్తోం ది. ఈ నోటీసులో సిఇసిపై ఏడు అభియోగాలు పేర్కొన్నారు. 'విధుల్లో పక్షపాత మరియు వివక్షతతో కూడిన ప్రవర్తన', 'ఎన్నికల్లో మోసంపై దర్యాప్తును ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడం', 'సామూహికంగా ఓటు హక్కును కోల్పోవడం' వంటివి నమోదు చేశారు. పాలక బిజెపికి సిఇసి అనేక సందర్భాల్లో సహాయం చేశారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్‌ఐఆర్‌పై మండిపడ్డాయి. ఇది కేంద్రంలోని అధికార పార్టీకి సహాయం చేయడమే లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశాయి. జడ్జీల (విచారణ) చట్టం, 1968 ప్రకారం, పార్లమెంటు ఉభయ సభల్లో ఒకే రోజునతీర్మానానికి నోటీసులు ఇస్తే, తీర్మానానికి ఉభయ సభల్లో ఆమోదించకపోతే ఎటువంటి కమిటీని ఏర్పాటు చేయకూడదు. తీర్మానాన్ని రెండు సభల్లో ఆమోదించిన అనంతరం, స్పీకర్ మరియు చైర్మన్ సంయు క్తంగా కమిటీని నియమించాల్సి వుంటుంది. పలు వాయిదాల అనంతరం లోక్‌సభ అప్రాప్రియేషన్ బిల్లుని (వినియోగాధికా రమిచ్చే బిల్లు) మూజువాణి ఓటుతో ఆమోదింప చేసుకుంది.



## నిజామాబాద్ జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రావెల్ బస్సు బోల్తా నలుగురు మృతి**

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రావెల్ బస్సు బోల్తాపడి నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన ఇందల్వాయి మండలం గన్నారం వద్ద గల 44 జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. హైదరాబాద్ నుంచి 22 మంది ప్రయాణికులతో వెళ్తుండగా ప్రమాదవశాత్తు బోల్తాపడింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఇటీవల జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఎక్కాలంటనే జంకుతున్నారు. ప్రభుత్వం ప్రమాదాలు జరగకుండా దృష్టి పెట్టాలని, అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



## ఎల్పీజీ సంక్షోభంపై
# ఆందోళన వద్దు

**కరోనాలాగే దీన్ని అధిగమిస్తాం**

- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఎల్పీజీపై ప్రధాని మోదీ భరోసా
- ఎల్పీజీ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- నిఘా పెంచి అక్రమాలను అరికట్టాలని రాష్ట్రాలకు ప్రధాని విజ్ఞప్తి
- పెరిగిన ఇథనాల్ బ్లెండింగ్, వ్యూహాత్మక నిల్వలతో ఇంధన భద్రతకు చర్యలు

ఢిల్లీ,: పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఏర్పడిన ఎల్పీజీ సంక్షోభంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కరోనా మహమ్మారిని దేశం సమర్థంగా ఎదుర్కొన్నట్లే, ఈ సంక్షోభాన్ని కూడా భారత్ అధిగమిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం జరిగిన నెక్స్ట్ సమ్మిట్లో ప్రసంగించిన ఆయన, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా పనిచేస్తోందని తెలిపారు. ప్రపంచంలో నెలకొన్న యుద్ధాల వల్ల భారత పౌరులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని మోదీ స్పష్టం చేశారు. ఎల్పీజీ లభ్యతపై అనవసర భయాందోళనలు సృష్టించవద్దని ఆయన కోరారు. నిత్యావసరాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకునే అక్రమార్కులపై నిఘా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రపంచ దేశాలపై ప్రభావం చూపుతోందని, ఇంధన రంగంలో సవాళ్లను సృష్టిస్తోందని మోదీ అన్నారు. సరఫరా గొలుసులో (సప్లై చైన్) అంతరాయాలను అధిగమించేందుకు ప్రపంచ నేతలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. గత పదేళ్లలో పెట్రోలియంపై ఆధారపడటాన్ని తగ్గించామని, 2014కు ముందు 1.5 శాతంగా ఉన్న ఇథనాల్ బ్లెండింగ్‌ను ఇప్పుడు 20 శాతానికి పెంచామని గుర్తుచేశారు. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను 50 లక్షల టన్నులకు పైగా పెంచామని, 2014లో 14 కోట్లుగా ఉన్న ఎల్పీజీ కనెక్షన్ల సంఖ్యను 33 కోట్లకు చేర్చామని వివరించారు.



## కూలిన అమెరికా రీఫ్యూయలింగ్
# విమానం

**ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా**

వాషింగ్టన్,మార్చి13 : అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది.




# కొత్త పార్టీ పేరును ప్రకటించిన శశికళ

చెన్నై: తమిళనాడు దివంగత మాజీ సీఎం జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే మాజీ జనరల్ సెక్రటరీ వీకే శశికళ.. కొత్త పార్టీని స్థాపించారు. ఆ పార్టీకి ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం అని నామకరణం చేశారు. ఏఐపీటీఎంఎంకే పేరును ఆమె వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రామనాథపురం జిల్లాలోని కాముతి లో జరిగిన సమావేశంలో పార్టీ జెండాను శశికళ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. కొబ్బరిచెట్ల ఫార్మ్‌ను పార్టీ బొమ్మగా ప్రకటించారు. ప్రస్తుతం శశికళ వయసు 71 ఏళ్లు. త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమ పార్టీ సింబల్ ఐక్యతకు సంకేతం అని ఆమె అన్నారు. తమ పార్టీ ఓ ఉమ్మడి కుటుంబం తరహాలో పనిచేస్తుందన్నారు. తమిళనాడు, పుదుచ్చేరిలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీచేయనున్నట్లు ఆమె చెప్పారు. మన నాయకుడు ఎంజీ రామచంద్రన్ ఎదుర్కొన్న దశలోనే తాను కూడా ఉన్నానని, క్యాడర్ ప్రారంభించిన పార్టీలోనే ఆయన చేరారని ఆమె అన్నారు. తమ పార్టీ జెండాలో నలుపు, తెలుపు, ఎరుపు రంగులు ఉన్నాయన్నారు. ఆ జెండాలో మాజీ సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, జయలలిత ఫోటోలు కూడా ఉన్నాయి.



## ఇంధన, గ్యాస్ కొరతపై
# ప్రభుత్వం సమీక్ష

- కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు
- అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన మంత్రి ఉత్తమ్
- మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం కమిటీలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు. మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు ఒఖఉ కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి.

## హిడ్మా అంచనాలు సరైనవి కావు..
## దేవ్‌జీ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** చట్టం పరిధిలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని మాజీ మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ ప్రకటించారు. శుక్రవారం ఓ మీడియా ఛానల్ ప్రతిని ధితోఆయన మాట్లాడుతూ.. పదవుల కోసం ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ పూర్తిగా తొలగిపోలేదని.. అది రూపం మార్చుకుందని చెప్పుకొచ్చారు. దోపిడీ ఉన్నంతకా లం మావోయిస్టు ఉద్యమం ఉంటుందని వెల్లడించారు. మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేసి, జైళ్లలో ఉన్న మావోయిస్టులను రాజకీయ ఖైదీలుగా గుర్తించి విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా ఆయన కోరారు. దేవ్‌జీ మాటల్లో..: 'ఆపరేషన్ కగార్ యుద్ధం మొదలయ్యే సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోలేదు. కేంద్రం పట్టించుకోనందునే ప్రతిఘటన అనివార్యమైంది. ఈ పోరాటంలో బస్వరాజును కోల్పోయాం. ఆయన మరణం అనంతరం కొందరు లోపల(అడవుల్లో).. కొందరు బయట(జనంలో) ఉండాలని నిర్ణయించుకున్నాం.

# దేశంలో గ్యాస్ కొరత లేదు

**ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు**
**కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ**
**సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ**

న్యూఢిల్లీ,మార్చి13 :పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించిం ది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్గి÷ల్గ÷నింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు.

# గ్యాస్ కొరతపై ఆందోళన అవసరం లేదు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## - బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు
## - జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, (తెలంగాణ దిశ) :** రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళానికి గురి కావద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఎక్కడా నమోదు కాలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అపోహల కారణంగా గ్యాస్ బుకింగ్స్ రోజువారీగా 72 శాతం వరకు పెరిగాయని తెలిపారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్యాస్ కొరతపై వస్తున్న వదంతులను అడ్డుపెట్టుకుని అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటివరకు ఇలాంటి చర్యలపై 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణకు గన్నీలు, ధాన్యం నిల్వల కోసం అవసరమైన స్థలాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగినందున పంటల పరిస్థితులను బట్టి సాగు నీరు అందించడంతో పాటు పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. బాట్లింగ్ ప్లాంట్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబర్ 040-29700820 ను సంప్రదించాలని అధికారులను సూచించారు. గృహ అవసరాలకు సరఫరా చేసే ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీపై ఆర్డీఓలు, తహశీల్దార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు సరిపడా గ్యాస్ సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఎం సివిల్ సప్లయ్ సుగుణ బాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ఎల్‌పీజీ జిల్లా కోఆర్డినేటర్, ఎల్‌పీజీ సేల్స్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## - కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ నేతల వినతి



**కుత్బుల్లాపూర్, మార్చి 13, (తెలంగాణ దిశ) :** నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్సార్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషాచారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సార్ నాయక్ నగర్‌లో ఉన్న జిహెచ్ఎంసి పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే ఉమ్మడి 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న పలు స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు కమిషనర్‌ను కోరారు. ఇందుకు స్పందించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్ మాట్లాడుతూ త్వరలో సంబంధిత ప్రాంతాలను పర్యటించి కింది స్థాయి సిబ్బందితో చర్చించి పార్క్ అభివృద్ధి పనులతో పాటు డివిజన్‌లో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషాచారి, బీఆర్ఎస్ యువ నాయకులు సాయిరాం రెడ్డి, సోమేశ్వరరావు, గోవిందస్వామి, కుడుపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌లో నేడు, రేపు మెగా ఈ--వేస్ట్ సేకరణ



**కాప్రా, మార్చి 13, (తెలంగాణ దిశ) :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ నెల 14, 15 తేదీలలో మెగా ఈ--వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార స్థలాలలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. కూలర్లు, ఫ్రిజ్‌లు, ల్యాప్ టాప్‌లు, కంప్యూటర్లు, మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు, సెల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ కార్యక్రమంలో భాగంగా సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం కాప్రా సర్కిల్ పరిధిలో ఐదు సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అవి కాప్రా సర్కిల్ ఆఫీస్, చర్లపల్లి వార్డు కార్యాలయం, కాప్రా వార్డు కార్యాలయం, ఏఎస్ రావునగర్ వార్డు కార్యాలయం, ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రజలు ఈ కేంద్రాలకు తమ ఈ--వేస్ట్‌ను తీసుకువచ్చి ఇవ్వవచ్చునని అన్నారు. అలాగే కాలనీలకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి కూడా అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం నియమించిన ఏజెన్సీ ద్వారా సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలకు నిర్ణయించిన ప్రకారం నగదు కూడా చెల్లించబడుతుందని అధికారులు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల వాటి నుంచి విడుదలయ్యే రసాయనాలు, వాయువులు ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారడమే కాకుండా పర్యావరణ కాలుష్యానికి కారణమవుతాయని తెలిపారు. అందువల్ల ప్రజలందరూ ఈ మెగా ఈ--వేస్ట్ సేకరణ కార్యక్రమానికి సహకరించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

## - ఇందిరా పార్క్ వద్ద ఎన్ పిఆర్ డి సామూహిక నిరాహార దీక్ష




**హైదరాబాద్, మార్చి 13, (తెలంగాణ దిశ) :** వికలాంగుల పెన్షన్‌ను రూ. 6000లకు పెంచాలని, కేంద్ర--రాష్ట్ర బడ్జెట్‌లలో వికలాంగుల సంక్షేమానికి నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్‌ను రూ. 4016 నుంచి రూ. 6000లకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా పెన్షన్ పెంపుపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పేదలకు సహాయం చేయడానికి నిధులు లేవని



చెబుతున్న ప్రభుత్వం సంపన్నులకు మాత్రం రాయితీలు ఇస్తోందని ఆరోపించారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు టి. జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వికలాంగులకు లభిస్తున్న 150 రోజుల పనిదినాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి కేటాయించిన నిధులు తగినవి కావని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జాతీయ పెన్షన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300 పెన్షన్‌తో కుటుంబాలు ఎలా జీవించగలవని ప్రశ్నించారు. ఎన్ పిఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది మంది వికలాంగుల పెన్షన్లు రద్దు అయ్యాయని తెలిపారు. 2023 అక్టోబర్ నాటికి 5,14,422 మందికి పెన్షన్లు అందుతుండగా 2026 జనవరి నాటికి 4,84,850 మందికే అందుతున్నాయని చెప్పారు. చేయూత



పెన్షన్‌లకు ప్రతి నెల రూ. 994.50 కోట్లు అవసరమని, కానీ ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా విడుదల చేయడం లేదని ఆరోపించారు. పెన్షన్లు పెంచకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్ పిఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్ మాట్లాడుతూ సహాయ పరికరాల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని పంపిణీ చేయలేదని విమర్శించారు. ఎంపికైన లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. వికలాంగుల పెన్షన్ పెంపు వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ దీక్షలకు సీపీఎం నాయకులు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎన్ పిఆర్ డి రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, రాష్ట్ర నాయకులు జె.రాజు, యశోద, స్వామి, కాషాప్ప, బాలేశ్వర్, లింగయ్య, ఉపేందర్, గంగాధర్, నాగలక్ష్మి, ప్రకాష్, పాముకుంట్ల చందు, జయలక్ష్మి, శశికల, లలిత, చంద్రమోహన్, పి. మేరీ, జగదీశ్, రాములు, రామకృష్ణ, మల్లెపు నర్సింహా, భాగ్యలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

## - కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్, మార్చి 13, (తెలంగాణ దిశ) :టిడబ్ల్యూజెఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజక స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం జనం సమస్యలు సామాజిక సమస్య ఆర్థిక సమస్యలపైన వార్తలు రాసే జర్నలిస్టులు డైరీని తీసుకువచ్చి మరింత వన్నె తెచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉండి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని తెలిపారు. అసెంబ్లీలో వీటిపై చర్చిస్తానన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ ప్రోత్సాహం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత న్యూస్ పేపర్స్ రిజిస్ట్రార్(ఆర్ఎన్ఐ), భారత ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్(పిజిఆర్ఐ) అనుమతి పొంది, కొన్నేళ్లుగా అష్ట కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు నడుపుతున్న అన్ని తరహా పత్రికలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా, ఎంపానల్మెంట్ చేయకుండా, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణచివేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఈ స్థానిక పత్రికల జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష పోవాలి. తక్షణమే అన్ని పత్రికలను గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమిని నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, పి.శంకర్, టీడబ్ల్యూజెఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి, ఎం.సుస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 2026 డైరీని బాలానగర్ జోన్ డిసిపి రితిరాజ్ (ఐపీఎస్) ఆవిష్కరించారు.




# ఎస్‌సి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

## - ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ యూనిట్లకు భారీ సబ్సిడీలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 13,(తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక పురోగతిని పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి యాక్షన్ ప్లాన్ 2025--26 కింద పలు పథకాలను అమలు చేస్తున్నట్లు షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ అధికారులు తెలిపారు. ఈ పథకాల కింద రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు 90 శాతం సబ్సిడీ, రూ.3 లక్షల వరకు విలువ గల ఎలక్ట్రికల్ త్రిచక్ర ఆటో (ప్యాసింజర్, గూడ్స్) వాహనాలకు 70 శాతం సబ్సిడీ అందించనున్నారు. అలాగే రూ. 3 లక్షల నుండి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ సెట్‌లు, టూల్ కిట్లు మరియు వ్యవసాయ అనుబంధ యూనిట్లకు రూ.5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు, భూ సంబంధిత వ్యవసాయ, సోలార్ పరికరాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పట్టణ లేదా మున్సిపాలిటీ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలను మించరాదని అధికారులు పేర్కొన్నారు. అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కుల ధృవీకరణ పత్రం, ఒక సంవత్సరం లోపు జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి ఉండాలి. దారిద్రరేఖకు దిగువన ఉన్న వారు మాత్రమే ఈ పథకాలకు అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియ ఈనెల 17 నుంచి 24 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కోసం జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా, రూమ్ నం.5-16, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయ భవనం (ఐడిఓసి),అంతాయిపల్లి గ్రామం, శామీర్‌పేట్ మండలం లో సంప్రదించవచ్చని తెలిపారు. అదనపు సమాచారం కోసం 040-24020610 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# సంపాదకీయం

## భారత్ బిగ్ డీల్..!

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఏడాది పాలన పూర్తి చేసుకున్నారు. తన ఏడాది పాలనలో ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధిస్తూ కాలం వెల్లదీశాడు. మిత్రులు, శత్రువు అనే తేడా లేకుండా 5 నుంచి 200 శాతం వరకు టారిఫ్‌లు విధించారు. దీంతో ప్రపంచంలో చాలా దేశాలు ఈ టారిఫ్‌ల కారణంగా ఇబ్బంది పడుతున్నాయి. చాలా మంది ఉపాధి కోల్పోయారు. భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో చాలా కంపెనీలు ఉత్పత్తి తగ్గించాయి. ఉద్యోగులను తగ్గించాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియా, యూకే, సౌత్ ఆఫ్రికాతోపాటు అనేక చిన్న దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. తాజాగా అమెరికాకు సన్నిహితంగా ఉండే యురోపియన్ యూనియన్‌ను మోదీ తన బుట్టలో వేసుకున్నాడు. అమెరికా అధ్యక్షుడు మాటను లెక్క చేయకుండా ఈయూ భారత్‌తో అతిపెద్ద వాణిజ్య ఒప్పందానికి సిద్ధమైంది. భారత్?యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌ఏటీ) ద్వారా లక్షలాది మందికి పెద్ద అవకాశాలు లభిస్తాయని నరేంద్రమోదీ ప్రకటించారు. ఇది అంతర్జాతీయ వ్యాపారంలో మూడింట ఒక భాగాన్ని కలిగి ఉంటుందని వివరించారు. ఇండియా ఎనర్జీ వీక్ (ఐఈడబ్ల్యూ) నాల్గవ సంప్రదింపు ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో ఇంధన రంగంలో డిమాండ్ ఊపందుకుంటోందని, ఈ ఒప్పందం ద్వారా పెద్ద స్థాయి పెట్టుబడులు ఆకర్షిస్తామని చెప్పారు. ఇది ఉమ్మడి ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేస్తూ, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వాస్తవానికి అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఎప్పుడో జరగాల్సింది. కానీ అమెరికా కోసం మన దేశ రైతులను పణంగా పెట్టేందుకు మోదీ అంగీకరించడం లేదు. అనేక అంశాల్లో ఏకాభిప్రాయం రావడం లేదు. దీంతో వాణిజ్య చర్చలు నెలల తరబడి సాగుతున్నాయి. దీంతో భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం తగ్గించేందు మోదీ ఒక అడుగు ముందుకు వేసి ప్రపంచ దేశాలతో చర్చలు ప్రారంభించారు. ఒప్పందాలూ చేసుకుంటున్నారు. భారత్?ఈయూ ఒప్పందం కూడా ఇందులో భాగమే. అయితే దీనిని చూసి ఇప్పుడు అమెరికా కుళ్లుకుంటోంది. యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్, తమ దేశం రష్యా?ఉక్రెయిన్ సంఘర్షణను అరికట్టేందుకు ఎక్కువ రాజీలు చేసుకున్నామని, భారత్‌పై చమురు దిగుమతులకు అదనపు పన్నులు విధించామని గుర్తు చేశారు. అయినా ఈయూతో భారత్ సులభంగా ఒప్పందం కుదుర్చుకుందని విమర్శించార. తమ సహకారానికి తగిన గుర్తింపు లభించలేదని ఆక్షేపించారు. ఇది అంతర్జాతీయ వాణిజ్యంలో దేశాల మధ్య పోటీతత్వాన్ని, భౌగోళిక రాజకీయాల ప్రభావాన్ని సూచిస్తోంది. ఈ ఒప్పందం ఈయూ? భారత్‌కు యూరప్ మార్కెట్లలో సులభ ప్రవేశం అందిస్తూ, ఎక్స్‌పోర్ట్‌లను పెంచుతుంది. ఇంధన, ఆటో, టెక్ రంగాల్లో పెట్టుబడులు పెరిగి, ఆర్థిక వేగాన్ని పెంచవచ్చు. అయితే, అమెరికా విమర్శలు భవిష్యత్ వాణిజ్య ఒప్పందాల్లో టెన్షన్లను సృష్టించవచ్చు. రష్యా చమురు విషయంలో భారత్ స్వతంత్ర విధానం కొనసాగితే, యూఎస్‌తో సంబంధాలు బలపడే అవకాశం ఉంది. మొత్తంగా, ఈ డెవలప్‌మెంట్ భారత్ గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి సహాయపడుతుంది, ఇతర దేశాలు కూడా భారత్‌వైపు చూసేలా చేస్తుంది. మరో వైపు యూరప్‌లో తయారైన కార్లు (జెర్మన్, ఇటాలియన్ మోడల్స్) ధరలు 20?30% వరకు దిగవచ్చు. ఆలివ్ ఆయిల్, కివీ పండ్లు వంటి ఆహార పదార్థాలు, విస్కీ, వోడ్కా, బీర్, వైన్ లాంటి పానీయాలు, సిద్ధంగా ప్రాసెస్ చేసిన ఫుడ్ ఐటెమ్స్, పండ్ల రసాలు అందరికీ చౌక అవుతాయి. ఇలాంటి మార్పు ద్వారా మధ్యతరగతి కుటుంబాల ఖర్చులు తగ్గి, జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువుల్లో 90 శాతానికిపైగా యూరోపియన్ మార్కెట్లలో సుంకాలు ఉండవు. టెక్స్‌టైల్స్ రంగం (కాటన్ గార్మెంట్స్, సారీలు, హ్యాండ్‌లూమ్) పెద్దగా ప్రయోజనం పొందుతుంది, ఇటలీ, ఫ్రాన్స్ మార్కెట్లలో డిమాండ్ పెరుగుతుంది. కెమికల్స్ (ఫార్మా ఇంటర్మీడియేట్స్, పెస్ట్‌సైడ్స్) రంగం జర్మనీ, బెల్జియం వర్క్‌షాప్‌లకు సులభ ప్రవేశం పొందుతుంది. ఆభరణాలు (గోల్డ్, డైమండ్ జ్యువెలరీ) స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో ఎగుమతులు దాదాపు రెట్టింపు అవుతాయని అంచనా. ఇవి లక్షలాది ఉద్యోగాలు సృష్టించి, ఎంఎస్‌ఎంఈలకు బూస్ట్ ఇస్తాయి. మొత్తం వాణిజ్యం వృద్ధి చెంది, జీడీపీ 1 నుంచి 2 శాతం వృద్ధికి దోహదపడవచ్చు. ఈ ఒప్పందం రెండు ప్రాంతాల మధ్య పరస్పర పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. యూరప్ నుంచి టెక్నాలజీ, మెషినరీ దిగుమతులు పెరిగి, భారత పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. భారత్ నుంచి ఐటీ, ఆటో పార్ట్స్ ఎగుమతులు పెరిగి, సరఫరా బలపడుతుంది. అయితే, స్థానిక ఉత్పాదకులు పోటీకి సిద్ధంగా ఉండాలి. మొత్తంగా, ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్‌ను గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా మార్చి, మధ్య తరగతి ఆదాయాలను పెంచుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహం గురించి అందరికీ తెలిసిందే. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు భారత ప్రధాని మోదీతో మంచి స్నేహ సంబంధాలను నెరిపారు. కానీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ట్రంప్ అసలు స్వరూపం బయటకు రావడం మొదలైంది. ఆపరేషన్ సింధూర్‌ను తానే ఆపానని ట్రంప్ పదే పదే చెప్పుకున్నారు. భారత్ ఖండించినప్పటికీ అమెరికా అధ్యక్షుడి తీరు మారలేదు. అంతే కాదు పాకిస్థాన్‌తో దోస్తీ చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌ల బాంబు వేశారు ట్రంప్. అంతే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీ అంటూ ట్రంప్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తమ మాట వినకపోతే భారత్‌కు భవిష్యత్తు లేదనేది ట్రంప్ మాటల ఉద్దేశంగత ఏడాది యూకేతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్.. న్యూజిలాండ్‌తోనూ ట్రేడ్ డీల్ చేసుకుంది. ఒమన్‌తో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు యూరోపియన్ యూనియన్‌తో ఏకంగా మదర్ ఆఫ్ డీల్స్‌గా చెప్పుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఆస్ట్రేలియా, కెనడా, చిలీ లాంటి దేశాలతోనూ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి భారత్ చర్చలు జరుపుతోంది. తద్వారా అమెరికాకు ప్రత్యామ్నాయ మార్కెట్లు లభించడంతోపాటు.. మనకు అవసరమైన వనరులను ఈ దేశాల నుంచి పొందడానికి అవకాశం కలగనుంది. ట్రంప్ వైఖరి వల్ల భారత్‌తోపాటు యూరప్ దేశాలు సైతం విసిగిపోయాయి. అమెరికా పొరుగు ఉన్న కెనడాకు సైతం అగ్రరాజ్యం తీరు ఏమాత్రం నచ్చడం లేదు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా నిలబెడతామని టారిఫ్ వార్ మొదలుపెట్టిన ట్రంప్.. ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఇదే సమయంలో అమెరికా తీరుతో విసిగిపోయిన దేశాలు.. బహుళ ధ్రువ ప్రపంచం దిశగా వేగంగా అడుగులేస్తున్నాయి.

# రంజాన్ సందర్భంగా 'ఈద్ కా తోఫా' కిట్ల పంపిణీ

### - పేద ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి






**కాప్రా, మార్చి 13, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజు శివమణి శుక్రవారం డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాప్రాలోని మస్జీద్–ఈ–ఫఖ్రుల్ ఇస్లాం మసీదులో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా "ఈద్ కా తోఫా" కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని పేద ముస్లిం కుటుంబాలకు "ఈద్ కా తోఫా" కిట్లను పంపిణీ చేస్తోందన్నారు. కాప్రాలోని మస్జీద్–ఈ–ఫఖ్రుల్ ఇస్లాం మసీద్ ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ తాహెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్‌లోని ప్రతి పేద ముస్లిం కుటుంబానికి ఈ కిట్లు అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ఐజీ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

### - కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం






**చర్లపల్లి, మార్చి 13, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరచి వాహనాల ద్వారా తరలించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఉన్న లోపాలను సవరించే చర్యల్లో భాగంగా స్వచ్ఛ ఆటో సిబ్బంది సహకారంతో కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. చెత్తను స్వచ్ఛ ఆటోకు ఇవ్వకుండా బయట పడేస్తున్న ఇళ్ల వివరాలను సేకరించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ నివాసులతో డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఇంటి వారు చెత్తను స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించి, వారి సేవలకు నెలసరి చార్జీలు చెల్లించాలని సూచించారు. చెత్తను స్వచ్ఛ ఆటోకు ఇవ్వకుండా బయట వేస్తే జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఎఫ్‌ఏ నరేష్, రాజ్‌కుమార్, ఎన్‌ఏసీ ఇంజనీర్ ప్రశాంత్, ఖాదర్ బి, యూసీడీ సెక్షన్ నుంచి ఆర్‌పీ శ్రీలత, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే శానిటేషన్ విభాగం డీఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రవి, సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, రామ్‌కీ సూపర్ వైజర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ఈద్ కా తోఫా పంపిణీ







**కుత్బుల్లాపూర్, మార్చి 13, (తెలంగాణ దిశ)** : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈద్ కా తోఫా (రంజాన్ కానుక)లను కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి, బహదూర్‌పల్లి మసీదుల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులతో కూడిన ఈద్ కా తోఫాలను పంపిణీ చేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మజీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కాలనీ ఆర్‌డబ్ల్యూఏ నూతన కార్యాలయం ప్రారంభం

### - ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్



**చర్లపల్లి, మార్చి 13, (తెలంగాణ దిశ)** : చక్రిపురం చౌరస్తా సమీపంలోని రెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసో సియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్య క్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చర్లపల్లి మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి మాజీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆమె కాలనీ అభివృద్ధికి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు డి. భూమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి. సుదర్శన్, జీవన్ రెడ్డి, ఎల్లమ్మ రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, స్థానిక నాయకులు ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, కేవీఎల్ఎన్ రావు, ఎస్. రాజు గౌడ్, మల్లేష్, బాల్ నరసింహ, ప్రకాష్ రెడ్డి, వంశీ, సరఫరాజ్, సంధ్య, జ్ఞాన ప్రకాష్, మధుసూదన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కాలనీ కార్యాలయం ప్రారంభం

### -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చక్రిపురం చౌరస్తా సమీపంలోని రెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించి కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై కాలనీ నివాసితులతో ఎమ్మెల్యే చర్చించారు. రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో కాలనీల అభివృద్ధి వేగవంతంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.



# దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సస్పెన్షన్





Vide ref 1st cited it was stated that during the recent searches/raids conducted by the Anti Corruption Bureau on Dt: 19.02.2026 at the O/o Dundigal Circle, certain material evidence (WhatsApp chats) pertaining to Smt. Sanjana, Town Planning Supervisor is preliminary found i.e unauthorized monetary transactions, suspected to be in the nature of illegal gratification, were routed to the firm belonging to the husband of Smt. Sanjana, Town Planning Supervisor working in Dundigal Circle.

The said activity prima facie indicate involvement in acts amounting to bribery and misconduct, which are violative of provisions stipulated vide ref 2nd cited, and are very much serious in nature and detrimental to public service integrity and therefore as per the provisions stipulated vide ref 3rd cited contemplate disciplinary action.

In view of the above and under the provision conferred vide ref 4th cited, Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle is herewith placed under suspension with immediate effect, pending disciplinary proceedings and outcome of investigation by the Anti Corruption Bureau authorities.

During the period of suspension:


- Smt.Sanjana shall not leave the headquarters without prior permission of the undersigned.
- She shall be entitled to subsistence allowance as per rules
- She is directed to hand over charge of her duties, etc. immediately to the Smt. Saritha Sen,TPS,Nizampet Circle.

Sd/-
Zonal Commissioner
Quthbullapur Zone, CMC

To.
Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle No.59,CMC.
(Through proper channel).
Copy Submitted to:
1.The Commissioner, Cyberabad Municipal Commissioner for kind ratification
2. The Superintendent of Police, Anti-Corruption Bureau, Hyderabad for favour of information.
Copy to:

**కుత్బుల్లాపూర్, మార్చి 13, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ (టిపిఎస్) సంజనను అవినీతి ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 19న అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అనధికారికంగా నగదు లావాదేవీలు జరిగినట్లు, వాటిని సంజన భర్తకు చెందిన సంస్థకు మళ్లించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యగా సస్పెన్షన్ విధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

# మర్రిచెట్టు ఊడల కింద 900 ఏండ్ల నాటి శివాలయం



చెన్నై,:మర్రి చెట్టు ఊడల కింద కప్పేసి ఉన్న చోళుల కాలం నాటి 900 ఏండ్లపురాతన శివాలయం తమిళనాడులో బయటపడింది. కృష్ణగిరి జిల్లా హొసూర్ సమీపంలోని బెగిలి గ్రామంలో దీనిని గుర్తించారు. చరిత్ర పరిశోధన సంస్థలు, కృష్ణగిరి మ్యూజియం సహకారంతో స్థానిక ఉపాధ్యాయురాలు జయలక్ష్మి,పురావస్తు పరిశోధకులు ఈఅలయాన్ని కనిపెట్టారు. కొండ దిగువన ఒక మర్రిచెట్టు ఉంది. 200 ఏండ్ల నాటి ఆ మర్రిచెట్టు ఊడలు పూర్తిగా విస్తరించి ఈ ఆలయాన్ని పూర్తిగా కప్పేశాయి. దీంతో అక్కడ ఒక ఆలయం ఉన్న విషయాన్ని కొన్ని తరాలుగా స్థానికులే ఎప్పుడూ గుర్తించలేక పోయారు. వ్యవహారికంగా దీనిని పాండవ గుడిగా పిలిచినప్పటికీ ఈ ఆలయం బయటపడే వరకు అక్కడ గుడి ఉన్న సంగతి ఎవరికీ తెలియదు. 11వ శతాబ్దం నాటి ఈ ఆలయం కులోత్తుంగ చోళుడి (క్రీ.శ 1070–1122) నాటిదని పురావస్తు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

# ప్రైవేట్ సహకారంతో రిజిస్టార్ కార్యాలయాలకు మహర్దశ

హైదరాబాద్,: తెలంగాణలో రెవెన్యూ సేవలను వేగంగా, పారదర్శ కంగా అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు పరిధిలో 39సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11క్లస్టర్లుగా విభజించి, అత్యాధునిక సౌకర్యాలతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలకు ఫీడింగ్ రూమ్స్, పిల్లలకు క్రెచ్ వంటి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. జి ల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణ ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగం గా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోం దని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో స్వార్థపూరిత నిర్ణయాల వల్లచిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంస్కరిస్తున్నామని వెల్లడించారు.

# వేసవిలో ఆరోగ్యం కోసం







ఏడాది పొడవునా వివిధ కాలాల్లో పండ్లు, ఫలాలను ప్రకృతి మనకు అందించింది. వేసవిలో లభించే రకరకాల పండ్లు కూడా మనకెంతో మేలు చేస్తాయి. వాతావరణంలోని అధిక ఉష్ణోగ్రతలకు శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటం, జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేయటం.. ఇలా పలు రకాలుగా ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈకాలంలో లభించే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే ఎంతోకొంత ఉపశమనం పొందొచ్చు. పండ్లుగా తినటమే కాకుండా రసాలు (జ్యూసులు)గా కూడా వీటిని తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుంది. బొప్పాయి, జామ, ఆపిల్, ద్రాక్ష, మామిడి, పుచ్చకాయ వంటివి మార్కెట్లో ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి. పండ్లలో బెటాకెరోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్-సి, పొటాషియం, విటమిన్-బి కలిగివుండటం వల్ల శరీరానికి కావాల్సిన వ్యాధి నిరోధక శక్తి సమకూరుతుంది. మంచి ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. పుల్లని నిమ్మ, నారింజ పండ్లలో విటమిన్-సి అధికంగా ఉంటుంది. పండ్లుగానూ, జ్యూస్‌లుగానూ కూడా వీటిని తీసుకోవచ్చు. జ్యూస్ కన్నా పండ్లను నేరుగా తీసుకోవటం మంచిది. పండ్లలో ఎక్కువశాతం విటమిన్లు, మినరల్స్, ఫైబర్లు, ఫ్లావానోయిడ్స్ ఉంటాయి. జ్యూస్ చేసేటప్పుడు తొక్కను తీసేస్తుంటాం. అలాంటపవిడు వాటిలో ఉండే ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తగ్గిపోతాయి. పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, ఫాయిటో స్టెరోల్స్, ఫ్లావనోయిడ్స్ వంటివి శరీర ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. అదే జ్యూస్ అయితే ఈ ఫాయిటోకెమికల్స్ పండ్ల తొక్కలోనే ఉండిపోతాయి.

కొబ్బరి బోండాం : సమ్మర్‌లో మరో హెల్దీ డ్రింక్‌గా కొబ్బరి బోండాంను చెబు తుంటారు. వేసవి తాపాన్ని తట్టుకోవటానికి రోజుకు ఒక గ్లాస్ కొబ్బరినీటిని తీసుకుంటే మంచిది. దీనివల్ల అందులోని ఎలక్ట్రోలైట్స్ మన శరీరానికి అందుతాయి. కివీ : పోషకాలు ఎక్కువగా నిక్షిప్తమే ఎండా కాలంలో లభ్యమయ్యే మరో పండు కివీ. ఇందులో అధికంగా ఉండే విటమిన్లు సి, ఇ, పొటాషియం, ఫైబర్ వంటివి శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఆఫ్రికాట్ : పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్,ఫైబర్‌తోపాటు విటమిన్ సి వంటి పోషకాలు అధికంగా లభించే మరో పండు ఆఫ్రికాట్. ఎండు ఆఫ్రికాట్ శరీరంలో ద్రవాల స్థాయిలు తగ్గకుండా చేయడంతోపాటుగా మలబద్దకం వంటి పలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గించటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. జ్వరం, రక్తహీనత, చర్మ సమస్యలు మొదలైనవి దరిచేరకుండా కాపాడుతుంది. కర్బూజా : నీటిశాతం అధికంగా ఉండే పండ్లలో కర్బూజా ముఖ్యమై నవి. దీన్ని తినడం వల్ల ఇందులో ఎక్కువగా ఉండే నీరు శరీరంలోకి చేరి..చెమట రూపంలో కోల్పోయిన నీటిశాతాన్ని తిరిగి భర్తీ చేస్తుంది. ఈ పండు రక్తపోటుని అదుపులో ఉంచటంతోపాటు ఆస్తమా దరి చేరకుండా కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. చెరకు రసం చెరకును ముక్కలుగా కట్ చేసి నమలొచ్చు. మిషన్ ద్వారా చెరకు రసం కూడా తీసితాగొచ్చు. దీనినితీసుకోవటం వల్లతక్షణశక్తి లభిస్తుం ది. వేడికారణంగా అలసిన శరీరానికి దీనివల్ల ఉపశమనం లభిస్తుంది. చెరకు రసాన్ని కూడా బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా చెబుతారు. మ్యాంగో లస్సీ : ఇప్పుడిప్పుడే మామిడి పండ్లు మార్కెట్లోకి వచ్చేస్తున్నా యి.పండిన రసంకాయల నుంచి రసాన్నితీసి లస్సీలాకూడా తాగేయొ చ్చు. ఇది నార్మల్ లస్సీ కంటే కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. పెరుగు కూడా కలుపుకోవచ్చు.ఈ రెండింటి కలయిక అద్భుతంగా ఉంటుంది. అనాస : జీర్ణశక్తిని పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన పండు అనాస. వీటిలోఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ కారణం. ఎన్నో రకాల ఖనిజాలు, విటమిన్లు దాగున్నాయి. వీటిలో ఎక్కువమొత్తంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంపలు వ్యాధులబారినపడకుండా కాపాడతాయి. ఇవే కాకుండా బ్లూ బ్రెర్రీ, బ్లాక్ బెర్రీ, స్ట్రా బెర్రీ వంటి పండ్లలో ఫైటో కెమికల్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చడానికి తోడ్పడతాయి. శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరిగేలా చేయడంతోపాటు..క్యాన్సర్, గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారించడంలో కూడా సహాయపడతాయి. పుచ్చకాయ వేసవిలో శరీరానికి ఉపశమనం కల్పించేవాటిలో పుచ్చకాయలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి. ఇందులో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని తినటం వల్ల డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. కాయను ముక్కలుగా చేసి తినొచ్చు. లేదా డ్రింక్‌గా తయారుచేసుకుని తాగొచ్చు. వేసవిలో దీనిని బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా పిలుస్తుంటారు. బీటా కెరోటిన్, పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలతో పాటు విటమిన్ సి కూడా ఈ పండులో సమృద్ధిగా ఉంటుంది. ఇవన్నీ శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో సహాయపడతాయి.

పచ్చి మామిడి రసం : పచ్చిమామిడిని కూడా ముక్కలుగా కోసి తినొచ్చు. లేదా మిక్సీలో వేసి రసంలా చేసి తాగొచ్చు. ఇది కూడా వేసవి తాపాన్ని తగ్గించేసి శరీరానికి శ క్తి నిస్తుంది. దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉండొచ్చు. టిఫిన్ లేదా భోజనం ఒకవేళ ఆలస్యమైనా రోజంతా అలసట రాకుండా ఉంటుంది. ప్రస్తుతం చిన్నరసాలు, బంగినిపల్లి మామిడిపండ్లు మార్కెట్లోకి కోల్డ్ కాఫీ, టీ: చాలామంది ప్రతిరోజూ కాఫీ తాగుతుంటారు. ప్రతిసారీ హాట్ కాఫీ తాగేబదులుగా ఈ సీజన్‌కు తగ్గట్టుగా కోల్డ్ కాఫీ తాగటం కూడా మంచిదే. మనసు ప్రశాంతంగా హాయిగా ఉంటుంది. టీ కూడా అంతే. చల్లగా కూడా తీసుకోవచ్చు. పాలు లేకుండా డికాషన్‌లో నిమ్మరసం వేసి దానిని చల్లబరిచి తీసుకోవచ్చు. తద్వారా అలసట కూడా తగ్గుతుంది.

మామిడిపండ్లు వేసవిలో లభించే పండ్లలో అతి ముఖ్యమైనవి మామిడి పండ్లు. పెద్ద రసాలు, చిన్నరసాలు రసంతో అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. మామిడిలో ఎక్కువగా ఉండే విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. మామిడి పండ్లలో ఎక్కువగా ఉండే ఫైబర్, బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా అవసరం. ముంతమామిడి, తోతాపురి, హిమాపసంద్ వంటి పచ్చికాయలు కూడా ఆరోగ్యానికి బాగా మేలు చేస్తాయి.

లస్సీ:పెరుగుతో చేసిన లస్సీ కూడా మంచి రీఫ్రెషింగ్ డ్రింక్‌గా చెబుతారు.దీనిని తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. ఎంత వేడిగా ఉన్నా కాస్త లస్సీ తాగితే చాలా రిలాక్స్‌గా ఉంటుంది.

నిమ్మనీరు : ఎండాకాలంలో తప్పకుండా తాగాల్సిన నీరు నిమ్మరసం. ఈ రసాన్ని నీటిలో పిండి కొద్దిగా ఉప్పు, కొద్దిగా పంచదార వేసి షర్బత్‌లా తీసుకోవచ్చు. చక్కటి ఉపశమనం శరీరానికి వస్తుంది.

## ఎల్లప్పుడూ యంగ్‌గానే కనిపించాలా..?

సినిమాతారలను చూస్తే ఎల్లప్పుడూ వారు యంగ్‌గానే కనిపిస్తారు.50 సంవత్సరాల వయస్సులోనూ యవ్వనంగానే కనిపిస్తారు. అయితే వారు అలాకనిపించేందుకు ఎంతో కష్టపడతారన్న విషయం మాత్రం చాలా మందికి తెలియదు. వారు సినిమాల్లో నటించాలి కనుక యంగ్‌గా ఉంటేనే బాగుంటుంది. కనుక ఆ ఫిజిక్‌ను మెయింటెయిన్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటారు. వ్యాయామం చేయడంతోపాటు స్ట్రిక్ట్ డైట్‌ను కూడా పాటిస్తుంటారు. అయితే మన శరీరాన్ని యవ్వనంగా ఉంచడంలో ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. మనం తీసుకునే ఆహారాలే మన శరీనాన్ని యవ్వనంగా ఉంచుతాయి. అనారోగ్యాల బారిన పడకుండా చూస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం పలు ఆహారాలను తినడం వల్ల ఎల్లప్పుడూ యంగ్ గా ఉండేలా చూసుకోవచ్చు. దీంతో అందరి దృష్టి మీపైనే పడుతుంది. ఇక అందుకు ఏయే ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.


**గ్రీన్ టీ..:** రోజూ 2నుంచి 3 కప్పుల గ్రీన్ టీని సేవిస్తుండడం వల్ల ఎల్లప్పుడూ చర్మాన్ని యవ్వనంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయేలా చేస్తాయి. దీంతోపాటు తీవ్రమైన వ్యాధులు రాకుండా చూస్తాయి. కనుక గ్రీన్ టీని రోజూ తాగుతుంటే ఆరోగ్య ప్రయోజనాలు కలగడమే కాకుండా శరీరాన్ని ఎల్లప్పుడూ యవ్వనంగా ఉంచుకోవచ్చు. చర్మం కాంతివం తంగా మారి మెరుస్తుంది. అలాగే వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సాల్మన్ వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, సెలీనియం, ఆస్టాజాం తిన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేసేందుకు దోహదపడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక చేపలను తరచూ తింటుండాలి.

**డార్క్ చాకొలెట్లు..:** డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా ఉంటుంది. వీటిల్లో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని సంరక్షిస్తాయి. దీంతో చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. వృద్ధాప్య ఛాయలు అంత త్వరగా రావు. అవిసె గింజలలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఈ గింజల్లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మం పొరలను సంరక్షిస్తుంది. చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉండేలా చేస్తుంది. దీంతో చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. కనుక అవిసె గింజలను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

**దానిమ్మ పండ్లు..:** చూసేందుకు ఎరుపు రంగులో దానిమ్మ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఇవంటే చాలా మందికి ఇష్టమే. అయితే దానిమ్మ పండును రోజూ ఒకటి తింటున్నా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో చర్మ కణాలు పునరుత్తేజం చెందుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. రోజూ దానిమ్మ పండును తినడం ఇష్టం లేకపోతే దాని జ్యూస్‌ను అయినా తాగవచ్చు.దీంతో చర్మాన్నియంగ్‌గాఉంచుకోవచ్చు. అలాగే చెర్రీలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా చర్మం ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటుంది. చెర్రీ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తికి దోహదం చేస్తాయి. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా పలు రకాల ఆహారాలను తింటే చర్మాన్ని ఎల్లప్పుడూ యంగ్‌గా కనిపించేలా చేయవచ్చు.

# మామిడి ఆకులతో

## ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్ధకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లేకాదు, మామిడి ఆకులుకూడా మనకుఎన్నోలాభాలను అందిస్తా యి. ఆయుర్వేద ప్రకారంఈ ఆకుల్లో అనేక ఔషధగుణాలుఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

**షుగర్ పూర్తిగా మాయం..:** డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులో కి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసేసదుపాయం లేనివారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్నినిల్వ చేసుకోవాలి.ఈ పొడినిఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్‌గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

**చర్మ సమస్యలకు..:** మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

**జుట్టు పెరిగేందుకు..:** మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

**ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..:** మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి.

ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలని చూస్తున్నారా..?



ఆరోగ్యంగా ఉండేందుకు మనకు అనేక రకాల డైట్స్ అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ సౌకర్యానికి అనుగుణంగా ఉండే డైట్‌ను పాటిస్తుంటారు. అయితే ప్రస్తుతం ఒక డైట్ మాత్రం బాగా ట్రెండింగ్‌లో ఉంది. అదే మైండ్ డైట్. రెండు రకాల డైట్‌లను కలిపి ఈ డైట్‌ను రూపొందించారు. మెడిటరేనియన్‌తోపాటు డ్యాష్ డైట్‌ను కలిపి మైండ్ డైట్‌ను రూపొందించారు. రష్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ డైట్‌కు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా పలు ఆహారాలను వారంలో నిర్దిష్టమైనన్నిసార్లు కచ్చితంగా తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలను తీసుకోవడం మానేయాలి. లేదా వారంలో చాలా తక్కువ సార్లు తీసుకోవాలి. ఇలా మైండ్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

**ఏం తినాలి..?:** మైండ్ డైట్‌లో బాగంగా వారంలో కనీసం 6 సార్లుకూరగాయలు, ఆకుకూరలను తినాలి, పిండి పదార్థాలు లేని కూరగాయలను ఏదో ఒకటి కచ్చితంగా రోజూ తినాలి. వారంలో కనీసం2 సార్లు బెర్రీలను తినాలి.వారంలో కనీసం 5 సార్లు నట్స్‌ను తీసుకోవాలి. రోజూ ఆలివ్ ఆయిల్‌ను వంటలకు కచ్చితంగా ఉపయోగించాలి. ఓట్ మీల్, బ్రౌన్ రైస్‌ను వారంలో కనీసం 3 సార్లు తినాలి. వారానికి ఒకసారి చేపలను కచ్చితంగా తినాలి. వారంలో 3 సార్లు బీన్స్, వారానికి 2 సార్లు చికెన్ లేదా కోడిగుడ్లను, రోజుకు ఒక గ్లాస్ వైన్‌ను (వీలుంటే) తాగాలి. ఇలా మైండ్ డైట్‌లో భాగంగా ఈ ఆహారాలను కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది.

**ఏం తినకూడదు..?:** మైండ్ డైట్‌ను పాటించే వారు మటన్ తినకూడదు. లేదా వారంలో ఒకసారి తినవచ్చు.

అంతకు మించరాదు. వెన్న, నెయ్యి రోజుకు ఒక టీస్పూన్ మించకూడదు. చీజ్‌ను వారంలో ఒకసారి మాత్రమే తినవచ్చు. పేస్ట్రీలు, స్వీట్లను కూడా వారంలో ఒకసారి మాత్రమే తినాలి. వేపుళ్లను కూడా వారంలో ఒకసారి మించి తినకూడదు. ఇక మైండ్ డైట్‌ను పాటిస్తే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. మైండ్ డైట్‌ను పాటించడం వల్ల అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గుతుందని చెబుతున్నారు.

ముఖ్యంగా వయస్సు మీద పడిన వారిలో అల్జీమర్స్ అధికంగా వస్తుంది. కానీ మైండ్ డైట్‌ను పాటిస్తే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే మెదడు యాక్టివ్‌గా మారి ఉత్తేజంగా పనిచేస్తుంది. బద్దకం పోతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. వృద్ధాప్యంలో మతిమరుపు కూడా రాకుండా అడ్డుకోవచ్చు.

**లాభాలు..:** మైండ్ డైట్‌ను పాటిస్తే శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, కె, బి విటమిన్లు పొందవచ్చు. ఫోలేట్, ఒమెగా 3ఫ్యాటీ యాసిడ్లు అధికంగా లభిస్తాయి. ఇవి మెదడును సంరక్షిస్తాయి. కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది.

క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. మైండ్ డైట్ వల్ల హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. మైండ్ డైట్‌నుపాటిస్తే తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అయితే ఈ డైట్‌ను పాటించడం అంత తేలికేమీ కాదని, న్యూట్రిషనిస్టులతోపాటు డాక్టర్ సలహాను పాటించి మాత్రమే ఈ డైట్‌ను అనుసరించాలని, అప్పుడే ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

## తంగేడు పువ్వు ఆరోగ్య ప్రయోజనాలు..!

తంగేడుచెట్లు ఎక్కువగా కొండ ప్రాంతాలలో ఉంటాయి. ఈ చెట్టుకు ఉండే పసుపు రంగు పూలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. ఈ చెట్టులో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని మెరుగుపరిచి అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంచుతాయి. మరిఈ చెట్టును ఏ విధంగా ఉపయోగిస్తే ఆరోగ్యానికి మంచి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. 1.మలబద్ధకం తగ్గుతుంది: తంగేడు ఆకుల పొడిని ఒక గ్లాసు గోరువెచ్చట నీటితో కలిపి ఉదయాన్నే తీసుకుంటే పేగులలో పేరుకుపోయిన మలం తేలికపడి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది. కనుక మలబద్ధక సమస్యలతో బాధపడేవారు తంగేడు ఆకుల కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

2.అతిమూత్ర వ్యాధి సమస్యలు తగ్గుతాయి: కొందరిలో మూత్రం అధికంగా పోతుంటుంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి తంగేడుపూలపొడి బెల్లాన్ని సమాన భాగాలుగా తీసుకుని చూర్ణం తయారు చేసుకోవాలి. ఈ చూర్ణాన్ని ప్రతిరోజు సగం స్పూన్ చొప్పున తీసుకుంటే అతిమూత్ర వ్యాధి సమస్యలు తగ్గుతాయి.

3.నీళ్ల విరోచనాలు తగ్గుతాయి:ఒక గిన్నెలో రెండుగ్లాసుల నీళ్లు, తంగేడు చెట్టు వేర్లను వేసి బాగా మరిగించాలి. నీళ్లు బాగా మరిగిన తరువాత స్టవ్ ఆఫ్ చేసుకుని వడగట్టుకుని గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. ఇలా ఈ చెట్టు వేర్లతో చేసుకునే కషాయం నీళ్ల విరోచనాలను తగ్గించడానికి చక్కగా పనిచేస్తుంది.

# యాప్‌లపై టెక్ నిపుణులేమంటున్నారంటే..?!



దేశ భద్రత పేరుతో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు కేంద్ర ప్రభుత్వం భంగం కలిగిస్తోందా?! ఎందుకంటే పార్లమెంటు సమావేశాల సందర్భంగా మోడీ సర్కార్ సంచార్ సాథీ యాప్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ప్రతిపక్షాల నిరసనలతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించింది. ఇదే కాదు.. నవంబర్ 24 కేంద్రం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టం 2023లో నోటిపై చేసిన నిబంధనలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో కేంద్రం అమలు చేయాలనుకున్న ఈ విధానాలు పూర్తిగా సమాచారానికి సంబంధించినవే కావడం గమనార్హం.

కేంద్రం తేవాలని ప్రయత్నించిన సంచార్ సాథీ యాప్ ద్వారా పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుందనేది బహిరంగ సత్యం. అయితే దీనిపై కేంద్రం చెబుతున్న మాటలు మరోలా ఉన్నాయి. పొరపాటున పోగొట్టుకున్న లేదా దొంగిలించిన స్మార్ట్‌ఫోన్‌లను బ్లాక్ చేయడానికి, వాటిని ట్రాక్ చేయడానికి ఈ సంచార్ సాథీ యాప్ ఉపయోగపడుతుందని.. అందుకే ఈ యాప్‌ని తేవడానికి ప్రయత్నించినట్లు కేంద్రం చెప్పింది. అయితే అసలు ఈ యాప్‌పై టెక్ నిపుణులు ఏమంటున్నారంటే.. ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఇవి వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచుతాయి. అందుకే..స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు చెప్పుకోలేని సమాచారాన్ని కూడా ఇవి భద్రంగా ఉంచుతాయి. అసలు చాలామంది వినియోగదారులకు తమ ఫోన్లలో ఇలాంటి యాప్ ఒకటి ఉందని వారికి తెలియకపోవచ్చు. కొద్దిమంది మాత్రమే ఫోన్లలో ఈ యాప్ గురించి శోధించి.. తొలగించడానికి ప్రయత్నిస్తారు.

ఈ యాప్ వల్ల జరిగే ప్రయోజనం కంటే.. వినియోగదారులకు నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఈ యాప్ ద్వారా వ్యక్తిగత డేటాను సులభంగా పొందవచ్చు. కాల్ లాగ్‌లు, పరిచయాలు, మీరు ఎక్కడున్నది? మీ చరిత్ర, మీరు మాత్రమే గోప్యంగా ఉంచుకునే సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీరు పంపే సందేశాల్ని ఈ యాప్ ద్వారా సేకరించవచ్చు. అలాగే ఈ యాప్ వినియోగదారుల హక్కుల్ని కూడా దెబ్బతీస్తుంది. ఇది ఫోన్ పనితీరుపై కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే స్మార్ట్‌ఫోన్లను రక్షించడానికని చేసే ప్రయత్నం.. మెరుగైన పద్ధతుల్లో ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వ్యవస్థను బలోపేతం చేయవచ్చు. తప్పనిసరి అని భావిస్తే.. యాప్‌కు కోడ్ తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# అంతరించిపోతున్న చిరుధాన్యాలు..



**ఇంద్రవెల్లి,తెలంగాణ దిశ :** సంప్రదాయ వంటకాల్లో మనిషి ఆరోగ్యానికి కీలకమైన చిరు ధాన్యాలు పల్లెల్లో రాను రాను కను మరుగవుతున్నాయి. తాత, ముత్తాత కాలం నాటి మంచి పోషక విలువలు కలిగిన కొన్ని పంటలు కనిపించకుండా పోయాయి. రక్తపోటు, మధుమేహ ంతో బాధపడేవారికి చిరు ధాన్యాలు సరైన ఆహారమని ఆహార నిపుణులు చెబుతున్నారు. మనిషి శరీరానికి అవసరమైన మంచి పోషక విలువలు ఉన్న చిరు ధాన్యాలు కొర్రలు, సామలు, అండు కొర్రలు, అరికెలు, జొన్నలు వంటివి క్రమ క్రమణ తగ్గుతూ వస్తు న్నాయి. ఆధునిక జీవన శైలిలో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు చిరు ధాన్యాలు వాడకం తప్పని సరి అని ఆహారపు నిపుణులు తెలుపుతున్నారు. ఈ యుగంలో చాలా మంది రైతులు వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గు చూపడంతో చిరు ధాన్యాల పంట సాగు అంతరించిపోతుంది. బాహ్య దేశాల ఆహారా రుచులకు ప్రజలు అలవాటు పడి మంచి పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలను వాడకం మర్చిపోవడంతో ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. తాత, ముత్తాతల కాలంలో పండించిన చిరు ధాన్యాల స్థానంలో వాణిజ్య పంటల సాగు పెరగడంతో చిరు ధాన్యాలు అంతరించిపోతున్నాయి. చిరు ధాన్యాలు ఆహార ప్రయోజనాలే ,బరువు తగ్గుదల,గుండె సంబంధిత వ్యాధులకి మేలు చేస్తుంది, తదితర సమస్యలకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుందనీ ఆహారపు నిపుణులు చెబుతున్నారు. చిరు ధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు పరిష్కరించ బడుతాయి. పైత్యం, గుండె మంట కడుపు ఉబ్బరం, ఆడవారి రుతు సమస్యలు, కీళ్ల నొప్పుల వంటి సమస్యలకు ఔషద లాంటిది. కొర్రలు మధుమేహం వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారం. వీటిలోయంటి ఆక్సిడెంట్లు ఆర్థికంగా ఉంటాయి.

జొన్న,కొర్రలలో అధిక పీచు పదార్థం,మాంసకృత్తులు, ఐరన్, మాంగనీసు, మెగ్నీషియం, భాస్వరం, విటమిన్స్ ఉండడంతో ప్రజల ఆరోగ్యానికి మెరుగు పరచడంలో చిరు ధాన్యాలు ఎంతో కీలకమవుతున్నాయి. వాణిజ్య పంటలకు దక్కుతున్న ప్రోత్సాహకం, కనీస మద్దతు ధర చిరు ధాన్యాలకు దక్కడం లేదు. ప్రభుత్వాలు చొరవ తీసుకొని చిరు ధాన్యాలకు కొనుగోలు కేంద్రాలతో పాటు కనీస మద్దతు ధర ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని రైతులు కోరుతున్నారు. చిరు ధాన్యాల రైతులకు చైతన్యం అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, చిరు ధాన్యాల సాగును లాభదాయకంగా మార్చడానికి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# సూక్ష్మంలో మోక్షం



ఒక ఊర్లో ఓ వస్త్ర వ్యాపారి ఉండేవాడు. ఒకరోజు అతడు అద్దంలో తల దువ్వుకుంటూ ఉండగా తెల్ల వెంట్రుకలు కనిపించాయి. వయసు పైబడుతున్నదనే బాధ అతనిలో మొదలైంది. ఒలికిన పాలు, పగిలిన అద్దం తిరిగిరావన్న విషయం గుర్తుకొచ్చింది. ఉన్నంతలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకున్నాడు. ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే అంగడి వదిలి బయటికి రాలేని పరిస్థితి. 'ఏం చేయాలా' అని ఆలోచించాడు. ఊరి పెద్దలను అడిగితే పరిష్కారం దొరుకుతుందని భావించాడు. 'ఖర్చు, శారీరక శ్రమ లేకుండా, అనుకున్నప్పుడు, కూర్చున్న చోటే, చేయగలిగే ఆరోగ్య రహస్యం ఏదైనా చెప్పమ'ని కనబడిన వారందరినీ అడిగాడు. అది సాధ్యమయ్యేపని కాదని చాలామంది తేల్చి చెప్పారు.

కొందరు నవ్వి ఊ రకున్నారు. మరికొందరు తిండి తగ్గించమని సలహా ఇచ్చారు. 'తింటే కదలలేను, తినకపోతే మెదలలేను కదా నేను' అని ఆ సలహాని అతను విననట్లే గమ్మున ఉండిపోయాడు. ఒకరోజు ఊర్లోని రాములవారి గుడి దగ్గర ప్రవచనాలు చెబుతూ ఉంటే అక్కడికి వెళ్లాడు. ఆ ప్రవచనకర్త ఉపన్యాసం అయ్యేంత వరకు అక్కడే ఉండి చిన్నగా తన బాధ చెప్పుకొన్నాడు.

ఆయన వ్యాపారి భుజం తట్టి 'నీకోసం నువ్వు రోజూ ఓ గంటసేపు వెచ్చించగలవా?' అని అడిగాడు. కచ్చితంగా చేస్తానని బదులిచ్చాడు వ్యాపారి. ప్రవచనకర్త పక్కనే ఉన్న పూల తోటలోకి వ్యాపారిని తీసుకెళ్లి సులభమైన నాలుగు ముద్రలు నేర్పాడు. 'అంగడిలో ఉన్నప్పుడు ఖాళీ సమయాల్లో ముద్రలో ఉండు. చేతిలోని ఒక్కో వేలు పంచభూతాలలో ఒక్కో దానిని సూచిస్తుంది. వాటిని కలపడం ద్వారా శరీరంలోని మూలకాలు సమతుల్యం అవుతాయి.

అలాగేఉదయంఅర గంట,సాయంత్రం అర గంట ప్రశాంత వాతావరణంలో కూర్చుని ఓంకారం పలుకు. ఇలా చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపడుతుంది' అని వివరించాడు. 'ఇన్నాళ్లూ ఇలాంటివి తెలియక, చేయక చాలా నష్టపోయాను కదా! మన భారత సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవి. సూక్ష్మంలో మోక్షంగా మనకు ఎన్నో మంచి విషయాలు తెలియజేశాయి' అని తలుస్తూ అక్కడినుంచి కదిలాడు.

# మనఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెలు..

## వీటిని తినకపోతే మీరు ఈ లాభాలను కోల్పోతారు..



ఆరోగ్యంగా ఉండేందుకు ప్రస్తుతం చాలా మంది మిల్లెట్స్‌ను తింటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. చిరు ధాన్యాలు అనగానే చాలా మంది రాగులు, జొన్నలు, సజ్జలు అని గుర్తుంచుకుంటారు. కానీ వీటిల్లో ఇంకా అనేక రకాలు ఉన్నాయి. అవి కూడామనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇక చిరు ధాన్యాల్లో ఒకటైన అరికెలను కూడా మనం తినవచ్చు. వీటినే కోడో మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. పూర్వం ప్రజలు అరికెలను కూడా ఎక్కువగానే తినేవారు. వీటితో జావ, ఉప్మా, అన్నం వంటివి వండి తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను మనకు అందిస్తాయి. ఈ క్రమంలోనే అరికెలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..:** అరికెలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అరికెలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. షుగర్ ఉన్నవారికి కూడా

ఇవి ఎంతో మేలు చేస్తాయి. అరికెల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఉపయోగపడే విషయం. అలాగే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..:** అరికెలను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటిల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులనుతగ్గిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అరికెలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. వీటి వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మోకాళ్ల నొప్పులను సైతం తగ్గించుకోవచ్చు. అలాగే ఔట్ ఉన్నవారు ఉపశమనం పొందవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..:** అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వీటిని తింటే మెగ్నీషియం అధికంగా లభిస్తుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది.

కండరాల నొప్పులను తగ్గిస్తుంది. రక్త సరఫరా నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అరికెలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మూఢనమ్మకం- ముప్పు!

ఒక ఊరిలో తేజ, కిరణ్ అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. తేజ సైన్సుని నమ్మే తెలివైన అబ్బాయి. కిరణ్ జాతకాలు వంటి మూఢనమ్మకాలు కలిగిన అబ్బాయి . తేజ ఎప్పుడూ విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు చదువుతూ, ప్రతి విషయాన్ని ఆలోచించి చేసేవాడు. కిరణ్ జ్యోతిష్కుడు చెప్పింది పాటించేవాడు. అదే ఊరిలో గణపతి శాస్త్ర అనే జ్యోతిష్యుడు ఉండేవాడు. ఆయన ఎప్పుడూ జాతకాలు, ము హూర్తాలు అంటూ జనాన్ని భయపెడుతూ ఉండేవాడు.

వార్షిక పరీక్షలు దగ్గరకు వచ్చాయి. తేజ స్నేహితుడు కిరణ్ చాలా కంగారు పడుతున్నాడు. చదవడం మానేసి, గణపతి శాస్త్ర దగ్గరకు వెళ్ళాడు. శాస్త్ర గారు కిరణ్ చేయి చూసి, 'నాయనా! నీ జాతకంలో




గ్రహాలుబాలేవు. నువ్వు ఎంత చదివినా లాభం లేదు. ఈఉంగరం పెట్టుకో, పరీక్షకు వెళ్ళే ముందు రాహుకాలం చూసుకో.. అప్పుడు మాత్రమే నువ్వు పాస్‌అవుతావు!' అని చెప్పి కొంత డబ్బు తీసుకున్నాడు.పరీక్షరోజు ఉదయంకిరణ్ తను బాగా చదివిన ప్రశ్నలు మననం చేసుకోకుండా, శాస్త్ర గారు చెప్పిన ముహూర్తం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అప్పటికే ఇరవైనిమిషాలు ఆలస్యమయ్యింది. తీరా పరీ కేంద్రానికి వెళ్తుంటే దారిలో ఒక నల్ల పిల్లి ఎదురైంది. "అయ్యో! అపశకునం.. ఇప్పుడు పరీక్ష రాస్తే ఫెయిల్ అవుతానేమో!" అని భయపడి అక్కడే పది నిమిషాలు ఆగిపోయాడు. లోపలికి వెళ్ళేసరికి పరీక్ష మొదలై అరగంట అయిపోయింది. కంగారులో తెలిసిన జవాబులు కూడా మర్చిపోయాడు.

మరోవైపు తేజ మాత్రం, సమయానికి వెళ్లి ప్రశాంతంగా పరీక్ష రాశాడు. ఫలితాలు వచ్చాయి. తేజకు ఫస్ట్ మార్కులు వచ్చాయి, కిరణ్ మాత్రం ఫెయిల్ అయ్యాడు. ఏడుస్తూ కిరణ్, తేజ దగ్గరకు వచ్చాడు. 'నేను ఉంగరం పెట్టుకున్నాను, ముహూర్తం చూశాను, అయినా ఎందుకు ఫెయిల్ అయ్యాను?' అని అడిగాడు.

అప్పుడు తేజ నవ్వుతూ ఇలా అన్నాడు.

"కిరణ్! ఆకాశంలో ఎక్కడో ఉన్న గ్రహాలు మనం రాసే పరీక్షను ఎందుకు మారుస్తాయి? మనం బాగా చదివితే మెదడులో జ్ఞానం పెరుగుతుంది. కానీ చేతికి ఉన్న ఉంగరం కాదు కదా ! పిల్లి ఎదురైతే అపశకునం అనుకోవడం ఒక భ్రమ మాత్రమే.

ఆ పిల్లి తన పని మీద తాను వెళ్తుంటే, నువ్వు భయపడి నీ సమయాన్ని వృథా చేసుకున్నావు. ఆ పదినిమిషాలు ఉంటే నువ్వు మరికొన్ని జవాబులు రాసేవాడివి కదా?" అన్నాడు. .

తేజ మాటలతో కిర ణ్‌కుజ్ఞానోదయమైంది. "కష్టపడి చదవడమే తప్ప, మొక్కే రాళ్లు, చేతికి పెట్టుకునే ఉంగరాలు మన భవిష్యత్తును మార్చవు' అన్నాడు. అప్పుడు కిరణ్‌కి తెలిసివచ్చింది.

# 400 మీటర్లకు రూ 18 వేలు వసూలు!




ముంబై: అరకిలో మీటరు దూరం కూడా లేని గమ్యానికి ఒక విదేశీ పర్యాటకురాలి నుంచి క్యాబ్ డ్రైవర్ రూ.18 వేలు వసూలు చేసి దారుణంగా మోసగించాడు. బాధితురాలు ఈ విషయాన్ని ఎక్స్‌లో వెల్లడించింది. ఈ నెల 26న ముంబైలో అమెరికా పర్యాటకురాలు ముంబైలో హిల్టన్ హోటల్‌కు వెళ్లడానికి ఒక ట్యాక్సీ ఎక్కింది. ఒక క్యాబ్ డ్రైవర్, మరో వ్యక్తి కలిసి ఆమెను కారులో 20 నిమిషాలు తిప్పి, తీరాబయలుదేరిన ప్రదేశానికి కేవలం 400 మీటర్ల దూరంలోని ఆమె హోటల్‌లో దింపి, ఆమె దగ్గర నుంచి 200డాలర్లు (రూ.18, 000) వసూలు చేశారు. తనకుజరిగిన మోసాన్ని ఆమెఎక్స్‌లో తెలిపి, ఆ క్యాబ్ వివరాలుకూడా వెల్లడించడంతో స్పందించిన ముంబై సహర్ పోలీసులు క్యాబ్ డ్రైవర్ దేశ్‌రాజ్ యాదవ్ (20)ను అరెస్ట్ చేశారు.

# తమలపాకుల తోటలు

కొత్తగా ఉద్యోగంలో చేరిన ఓ వ్యవసాయాధికారి తన ఉద్యోగ నిర్వహణలో భాగంగా ఒక ఊరికి వెళ్లాడు. ఆ ఊరి దారి పొడవునా తమలపాకు తోటలు కనిపించాయి. ఏపుగా పెరిగిన పచ్చటి తమలపాకు తీగలు, కర్రలకు, పందిళ్లకు అవి అల్లుకున్న తీరును కన్నులార్పకుండా చూశాడు. ఊర్లోని కొందరు రైతులతో మాట్లాడి కొన్ని వ్యవసాయ సూచనలు చేశాడు. అలాగే మర్యాదపూర్వకంగా ఆ ఊరి సర్పంచ్‌ను కలిశాడు. ఆ ఊర్లో పండే పంటలు, నీటి వనరులు, రైతులు ఎదుర్కొనే ఇతర సమస్యల గురించి తెలుసుకున్నాడు. మాటల సందర్భంలో 'మీ ఊర్లో తమలపాకు తోటలు ఎక్కువగా ఉన్నాయి, చుట్టుపక్కల పల్లెల్లో ఈ తోటలు లేవు. ఇక్కడి నేల కూడా వాటికి అంత అనువైనది కాదు కదా. వాటిని పండించడానికి ప్రత్యేకమైన కారణం ఏదైనా ఉందా?' అని అడిగాడు. సర్పంచ్ చిన్నగా నవ్వి ఇలా చెప్పాడు 'పాతికేళ్ల క్రితం ఈ ఊర్లోవాళ్లందరూ విరాళాలు వేసుకుని ఆంజనేయస్వామి గుడి కట్టారు.పూజారిని కూడా నియమించారు.

తమలపాకుల ప్రియుడైన స్వామికప్రతి మంగళవారం పూజలు చేసి దండలు వేయడం ప్రారం భించారు. అయితే ఇది పల్లెటూరు కాబట్టి ఇక్కడ పూజా సమయానికి తమలపాకులు దొరికేవి కావు. పట్టణానికి వెళ్లి తీసుకురావడం కష్టమయ్యేది. మరీ వానకాలంలో అసలు కుదిరేది కాదు. అందు కని రైతులమైన మేము ప్రయోగం చేద్దామని మొదటగా ఒకరి పొలంలో తమలపాకుల తోట వేశాం. దేవుడి దయవల్ల బాగానే పండింది. దాంతో ఈ ఊర్లో వాళ్లందరూ వీటినే పండించ డం ప్రారంభించారు. అప్పటినుంచీ స్వామికి ప్రతి నిత్యంతమలపా కులదండలు వెయ్యడం, పూజలు చేయడం ఇక్కడ సాధారణమైపోయింది.దానికితోడు రైతులు తాముపండించిన తమలపాకులను పట్టణానికి తీసుకెళ్లి అమ్ముకోవడం ద్వారా చాలామందికిజీవనోపాధి దొరికినట్లయ్యింది' అని చెప్పాడు. ఆసక్తిగా విన్న ఆఅధికారికి మనసుంటే మార్గముంటుందని పెద్దలు ఎప్పుడో చెప్పారన్న విషయం గుర్తుకొచ్చింది. నేరుగా వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుని, ఆకు పూజ చేసి అక్కడినుంచి కదిలాడు.



మల్కాజిగిరి 6 MALKAJGIRI Volume : 3 Issue No. 236 తెలంగాణ దిశ SATURDAY, MARCH,14, 2026 శనివారం, మార్చి,14, 2026

# ఖతార్‌లో తెలంగాణ నారీశక్తి..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**పక్కింటోడికి కష్టమొస్తేనే సంబంధం లేనట్లు వ్యవహరించే రోజులి వి. కానీ, ఆ మహిళమాత్రం దేశంకాని దేశంలో వలసకూలీల అవస్థలు తెలుసుకుంది. ఏజెంట్ మోసానికి బలై ఖతార్‌లో తెలుగువాళ్లు పడే దీనావస్థలు చూసి చలించింది.వారి కడుపునింపి ఇంటికి సాగనంపుతున్నది నందిని అబ్బగౌని. ఉద్యోగం కోసం గల్ఫ్‌బాటపట్టిన ఆమె.. నేడు ఐసీసీ కల్చరల్ కోఆర్డినేటర్ స్థాయికి ఎదిగింది. సేవా కార్యక్రమాలను విస్తరించి నారీశక్తి పురస్కారాన్ని సైతం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల గొం తుకైన ఈ తెలంగాణ బిడ్డను.. జిందగీ పలకరించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే నేను పుట్టింది మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్. పెరిగిందంతా హైదరాబాద్. నాన్న సిండికేట్ బ్యాంక్‌లో ఉద్యోగి. అమ్మ గృహిణిగా మా ఆలనాపాలనా చూసుకున్నది. ఎంబీఏ పూర్తి చేసిన నేను..మజీద్‌పూర్‌కు చెందిన మా మేనబావ శ్రీధర్‌ను ప్రేమిం చి 2008లో పెళ్లి చేసుకున్నాను. ఉద్యోగరీత్యా ఆయన 2011లో ఖతార్‌కు వెళ్లగా, నేను 2013లో వెళ్లాను. అప్పటికే మాకిద్దరు అమ్మాయిలు. గతంలో హైదరాబాద్‌లో ఉద్యోగ అనుభవం ఉండటంతో ఖతార్‌లో కూడా ఆయనతోపాటు ఉద్యోగంలో చేరా. ఆఫీస్, ఇల్లు ఇవే ప్రపంచమని బతుకుతున్న నన్ను.. ఖతార్ పరిస్థితులు పూర్తిగా మార్చాయి. ఇక్కడి ఎండలను చూసి బెంబేలెత్తిపోయేదాన్ని. ఏసీలో కూర్చొని పనిచేసే మాకే అంత భయముంటే.. నిత్యం ఎండలోనే పనిచేసే కార్మికులను తలచుకుంటేనే గుండె తరుక్కుపోయేది. కానీ, అప్పుడు వాళ్లకోసం ఏమీ చేయలేని పరిస్థితి నాది.

ఆ రెండు సంఘటనలే..: ఒకరోజు ఆఫీస్‌కు వెళ్తున్నప్పుడు ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఓ ముస్లిం యువతి కనిపించింది. ఆమె బాధను చూసి, వెంటనే ఆమెను ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయా నికి తీసుకెళ్లాను. ఆమెకు జరిగిన అన్యాయాన్ని అధికారులకు వివరిం చాను. వాళ్ల సహకారంతో ఆ అమ్మాయిని తిరిగి స్వదేశానికి పంపిం చాను. అది నా జీవితంలో ఎదురైన మొదటి అనుభవం. ఇక రెండో ఘటన మాత్రం.. నా జీవితాన్నే మార్చేసింది. తెలుగు రా(ష్ట్రాలకు చెందిన 21మంది యువకులు ఏజెంట్ల మోసానికి బలైపోయారు. ఎడారి దేశంలో పనిదొరక్క, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో పస్తులుండటం.. నన్ను ఎంతగానో కలిచివేసింది. వాళ్లకు తిండిపెట్టి, ఒకనెల రూమ్ రెంట్ కట్టి తిరిగి వాళ్లను మన దేశానికి పంపించాను. ఇలాంటి బాధితులు చాలామంది ఉన్నారని అప్పుడే తెలుసుకున్నా. వాళ్లందరికీ నావంతు సహాయం చేసేందుకు నా జీతంలో పదిశాతం డబ్బులను కేటాయించడం మొదలుపెట్టా.

గుర్తుంచుకొని మరీ..: ప్రపంచాన్ని వణికించిన కరోనా సంక్షోభంలో ఎంతోమంది వలసకూలీలు ఇబ్బంది పడ్డ విషయం మనకు తెలిసిందే కదా. అప్పటికే తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన వలసకార్మికులు 'మేము సచ్చినా ఈ దేశంలో ఉండం. మా దేశానికి పంపించండి' అంటూ అభ్యర్థనలు చేశారు. ముందుగా వృద్ధులు, రోగులు, గర్భిణులు, బాలింతలను అత్యవసరంగా పంపించేందుకు డేటా సిద్ధం చేసుకున్నాం. ఆసమయంలోనే ఓ మహిళ నా వద్దకు వచ్చి.. 'నేను సరోగసి ద్వారా బిడ్డకు జన్మనిచ్చాను. ఆ పాప ప్రస్తుతం భారత్‌లో ఉంది.ఆమెను వెంటనే చూడాలి. దయచేసి నన్ను పంపించండి' అంటూ వేడుకుంది. తాను గర్భం దాల్చకపోయినా బిడ్డకోసం అధికారులను ఒప్పించి ఆమెను ఫ్లయిట్ ఎక్కించా. ఆవిడ ఇటీవల ఖతార్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి తన బిడ్డతో వచ్చి నన్ను గుర్తుపట్టిమరీ కృతజ్ఞతలు చెప్పింది. సహాయం చేసిన నేను ఎప్పుడో మరిచిపోయా! కానీ, ఆమె మాత్రం గుర్తుపెట్టుకుంది. ఎంతో సంతోషం కలిగిన సంఘటన అది.

మనపండుగకు ప్రాణం..: ఖతార్‌లోని తెలుగువాళ్లలో ఏపీకి చెందిన వాళ్లే ఎక్కువ ఉంటారు. నేను వచ్చిన కొత్తలో బతుకమ్మ పండక్కి, బతుకమ్మ ఆడుకునేందుకు ఆఫీస్‌నుంచి తొందరగా వెళ్తుంటే ఎగతాళి చేసేవాళ్లు. అప్పుడే అనుకున్నా.. విదేశాలకు కూడా మన సంస్కృతిని పరిచయం చేయాలని. ఈ దేశంలో ఏ కార్యక్రమం చేయాలన్నా ప్రభుత్వం అనుమతి పొందాలి. అప్పటికే మా ఆయన ఓ సంఘంలో సభ్యుడిగా ఉన్నందున.. వారి అధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఖతార్‌లో తొలిసారి నిర్వహించా. ఆ తరువాత 2019లో కొంతమందిమి కలిశాం. ఇక అప్పటినుంచి పండుగలు-పబ్బాలన్నీ అధికారికంగా చేయడం ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాళ్లు కూడా ఇందులో సభ్యులుగా చేరడం విశేషం. ఒకవైపు గల్ఫ్ కార్మికులకు చేయూతనిస్తూ, మరో వైపు తెలుగు సంస్కృతికి దోహదం చేస్తున్నందుకు.. నా సేవలను గుర్తించి భారత రాయబార కార్యాలయం 2024లో ఇండియన్ కల్చరల్ సెంటర్(ఐసీసీ)కి నన్ను నామినేట్ చేసింది. ఇక అప్పటినుంచి కల్చరల్ కోఆర్డినేటర్‌గా భారతదేశంలోని సంస్కృతీసంప్రదాయ వేడుకలకు ఖతార్‌ను వేదిక చేస్తున్నాను.



గర్వ పడతాను..: బతుకుదెరువుకోసం తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చి పనిచేసే కార్మికుల్లో 90శాతం మంది బ్లూకాలర్ కార్మికులే. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకేసారి 500 మంది గల్ఫ్ కార్మికులను విముక్తి చేసిన సమయంలో మా పాత్ర కూడా ఉంది. ఉద్యోగానికి రాజీనామాచేసిమరీ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నానంటే కారణంనా భర్త సహకారం వల్లే.నారీశక్తి పురస్కారం నాలో మరింత బాధ్యతను పెంచింది. మహిళాసాధికారత దిశగా సాగుతూ, గల్ఫ్ కార్మికుల సమస్యలపై పనిచేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నా ను. నేను పుట్టిపెరిగిన గడ్డే కారణమని గర్వంగా చెప్పుకొంటాను. విదేశాల్లో ఉండే ఎన్ఆర్ఐ లకు,ఖతార్‌లో నివసించే భారతీయులకు చాలా తేడా ఉంది. అమెరికా వంటి దేశాల్లో ఐదేళ్లపాటు అక్కడే పనిచేస్తే ఆ దేశపు గ్రీన్‌కార్డు ఇస్తారు.

కానీ,ఖతార్‌లో మాత్రం ఎన్నేళ్లు ఉద్యోగం చేసినా పర్మినెంట్ వీసా ఉండదు. ఏడాదికోసారి రెన్యువల్ చేసుకోవాల్సిందే. పని ప్రదేశాల్లో మనవాళ్ల ప్రాణాలు పోయినా పట్టించుకోరు. మనదేశంలో ఉన్న స్విగ్గీలాంటి డెలివరీ సంస్థల్లో ఇక్కడ పనిచేసేందుకు భారత్‌నుంచి చాలామంది యువకులు వస్తుంటారు.

# ఆ నేతలంతా సైలెంట్..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల వైఖరి వింతగా ఉంది. వైసిపి హయాంలో చాలామంది నేతలు దూకుడుగా ఉండేవారు. సీనియర్లు మౌనంగా ఉండగా.. జూనియర్‌లు విచ్చలవిడిగా మాట్లాడేవారు. నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. అటువంటి వారంతా ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారు. కేసుల పరంగా ఇబ్బందులు పడుతున్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అయితే ఇలా జైలుకు వెళ్లిన క్రమంలో చాలా రోజులుగా రిమాండ్ ఖైదీలుగా ఉండిపోతున్నారు. అటువంటివారు బెయిల్ పై బయటకు వచ్చే క్రమంలో కూటమి ప్రభుత్వంపై దూకుడుగా మాట్లాడుతున్నారు. తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. వారి దూకుడు చూస్తే ఇక ప్రభుత్వంపై గట్టి పోరాటం చేస్తారని అను కోవచ్చు. అటు తర్వాత వారు ఎందుకో సైలెంట్ అవుతున్నారు. కనీసం మాట్లాడడం లేదు కూడా. అయితే పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో వారికి సాయం దక్కకపోవడంతోనే వారు సైలెంట్ అవుతున్నట్లు తెలుస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా మాజీ ఎంపీ నందిగాం సురేష్ అరెస్టు అయ్యారు. చాలా రోజులు పాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చివరకు న్యాయస్థానంలో ఆయనకు బెయిల్ దక్కింది. అయితే సురేష్ మాత్రం ప్రభుత్వం పై ఎటువంటి ఘాటు వ్యాఖ్యలు చేయలేదు. బయటకు మాట్లాడింది కూడా చాలా తక్కువ. అయితే అరెస్టు అయిన మిగతా నేతలు కంటే తన విషయంలో అధిష్టానం పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆవేదన ఆయనలో ఉంది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఆయన చాలా ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. అరెస్టయిన తన కుటుంబాన్ని పట్టించుకోలేదన్న ఆవేదన ఆయనలో కనిపించింది. అయితే నందిగాం సురేష్ విషయంలో జగన్ ఆలోచన వేరేలా ఉంది. జగన్మోహన్ రెడ్డి సైతం ఆయనను పట్టించుకోలేదని అర్థమవుతోంది.వల్లభనేని వంశీ మోహన్ చాలా రోజులు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి నుంచి గెలిచి ఆ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ లపై విరుచుకుపడ్డారు. అందుకోసమే ఆయనను వైసీపీలో చేర్పించుకున్నారుఅన్న రీతిలో విమర్శలు చేసేవారు. దానికి ఇప్పుడు మూల్యం చెల్లించుకున్నారు. జైలులో సుదీర్ఘకాలం రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆరోగ్యం కూడా ఇబ్బందుల్లో పడింది.. బెయిల్ పై బయటపడిన అనంతరం ఆయన నేరుగా జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నారు. ఇక గన్నవరంలో ఆయన యాక్టివ్ అవుతారని.. ప్రభుత్వంపై మునుపటి మాదిరిగా విరుచుకుపడతారని అంతా భావించారు. కానీ ఆయన మాత్రం హైదరాబాద్కు మాత్రమే పరిమితమయ్యారు. కాకాని గోవర్ధన్ రెడ్డి పరిస్థితి కూడా అలానే ఉంది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కేవలం మీడియా ముందు మాత్రమే ఆయన దూకుడుగా ఉంటున్నారు. మిగతా విషయాల్లో మాత్రం పెద్దగా చూసి చూడనట్టుగా ఉన్నారు.తాజాగా మద్యం కుంభకోణం లో అరెస్ట్ అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ లభించింది. దీంతో మీడియా ముందుకు వచ్చిన ఆయన తాను జగన్ కోసమే ఇక్కడి నుంచి బతుకుతానని ప్రకటన చేశారు.

# ఆ 26 కులాలకు బీసీ హోదా రద్దు..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా 26 ఇతర వెనుకబడిన తరగతుల కులాలను బీసీ జాబితా నుంచి తొలగించింది. నకిలీ ధృవీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా మరో 26 ఇతర వెనుకబడిన తరగతుల కులాలను ఆ జాబితా నుంచి తొలగించింది. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియో గాన్ని అరికట్టడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం.కొంత మంది అర్హత లేని వారు బీసీ సర్టిఫికెట్లను సులభంగా పొంది, రిజ ర్వేషన్ ప్రయోజనాలను అక్రమంగా వాడుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ-బి సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గత పదేళ్లుగా నాలుగు జిల్లాల్లో ఈ కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేసేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. బీసీ రిజర్వేషన్ల కింద కేటాయించిన స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఈ 26 కులాలకు చెందిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వం సూచించింది.

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హత లేని ఎనిమిది మంది అభ్యర్థులు నకిలీ బీసీ హోదాను ఉపయోగించి వార్డు సభ్యులుగా గెలుపొందినట్లు వెలుగులోకి వచ్చింది. ఇది ఎన్నికల అధికారుల నిర్లక్ష్యాన్ని, అభ్యర్థుల అర్హతలను సరిగ్గా పరిశీలించడంలో ఉన్న లోపాలను బయటపెట్టింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా లేని కొన్ని సామాజిక వర్గాలు రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తున్నాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో సర్కార్ 26 కులాలకు బీసీ హోదాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.గాండ్ల కులం వారు సాంప్రదాయకంగా నూనె గింజలు నూరి జీవించేవారు. వీరిని బీసీ-బి వర్గంలో చేర్చారు. అయితే, రెడ్డి గాండ్ల అనే ఉప కులం కూడా ఉంది. వీరిద్దరి వృత్తి ఒకటే అయినా, 'రెడ్డి' అనే పదం వాడకం వల్ల గందరగోళం ఏర్పడుతోందని, దీనిని అడ్డం పెట్టుకుని చట్టబద్ధంగా అర్హత లేని వారు కూడా ప్రయోజనాలు పొందుతున్నారని ప్రభుత్వం అభిప్రాయపడింది.2010లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్ జిల్లాల కలెక్టర్లకు రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది.

ఇప్పుడు వచ్చిన ఉత్తర్వులు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. ఆనాటి నిర్ణయం ఒక పొరపాటు అని, అది దుర్విని యోగానికి దారితీసిందని ప్రస్తుత ఉత్తర్వులు పేర్కొన్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2014లో బీసీ జాబితాను సమీక్షించారు. అప్పుడు కళింగ, తూర్పు కాపు, గవర వంటి 26 కులాలు ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నాయని, తెలంగాణలో వారికి చెప్పుకోదగ్గ సంఖ్యలో స్థానిక ఉనికి లేదని గుర్తించారు. జీవో 3 (ఊ 3), 2014 ద్వారా వీరిని బీసీ జాబితా నుంచి తొలగించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు 2016లో సమర్థించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఈ కులాలకు రిజర్వేషన్ల ప్రయోజనం కల్పించకూడదని సర్కార్ నిర్ణయించింది.

# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు, పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్డం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియో గమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడి ంది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తి స్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి.

ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు.

సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీలచేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయం తో ఇక నుంచి ఓబీతోపాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిటటెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి.

# ఆలోచనాత్మక బోధనే తక్షణ కర్తవ్యం..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**కృత్రిమ మేధస్సుతో ప్రపంచం పరుగులు పెడుతున్న వేళ.. విద్యావ్య వస్థలో తక్షణ మార్పులు అత్యవసరమని ఇటీవల మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన పత్రం పేర్కొంటోంది. కంఠస్థం చేయడం నుండి స్వతంత్ర, విశ్లేషణాత్మక ఆలోచనవైపు వ్యవస్థ మారాలని అది స్పష్టం చేసింది. 'ఇప్పుడు మానవాళికి వైరస్‌లు కనిపించని ముప్పు కాదు. అంతకంటే వేగంగా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారమే పెద్ద ప్రమాదంగా వాటిల్లింద'ని శాస్త్రవేత్తలు ఆ పత్రంలో పేర్కొన్నారు. అయితే అసలు 'విద్యావ్యవస్థకి, మైక్రోబ యాలజీ శాస్త్రవేత్తలకి సంబంధం ఏమిటి?' అనే ప్రశ్న ప్రతి ఒక్కరికీ వస్తుంది. ప్రస్తుత ఇంటర్నెట్ యుగంలో సోషల్ మీడియా వార్తల నుండి 'ఎఐ' జనరేటెడ్ కంటెంట్ వరకు ప్రతి ఒక్కటీ అధికంగా నకిలీ వార్తలని వ్యాపింపజేస్తున్నాయి. ఈ పరిణామం చాపకింద నీరులా సమాజాన్ని స్పష్టంగా ఆలోచించే, తెలివైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందని వారు అభిప్రాయపడ్డా రు. "ఫ్లూ'కి అడ్డుకట్ట వేయాలంటే చేతులు శుభ్రం చేసుకోవాలి. ఈ ప్రాథమిక మార్పే ఇప్పుడు విద్యావ్యవస్థలో అవసరం' అని ప్రపంచ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 'ఆ మార్పు ప్రాథమిక లక్షణం పిల్లలకి విమర్శనాత్మక ఆలోచనలని నేర్పడం. పిల్లల ప్రాథమిక దశ నుండే ఇది అమలుచేస్తే, క్రమేణా పిల్లల్లో 'మానసిక పరిశుభ్రత' అలవడుతుంద'ని వారు సూచిస్తున్నారు.

**విద్యా సంస్కరణలు కావాలి : శాస్త్రవేత్తల పిలుపు**

సూక్ష్మ జీవశాస్త్రవేత్తలతో సహా అంతర్జాతీయ విద్యావేత్తల బృందం 'పీర్-రివ్యూడ్ జర్నల్' మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన ఆ సంపాదకీయం ప్రకారం.. 'లోతైన, విమర్శనాత్మక, వ్యవస్థ-ఆధారిత ఆలోచనను పెంపొందించు కోవడం ఇకపై ఐచ్ఛికం కాదు. వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం, ఆరోగ్య సంక్షోభాలు వంటి ప్రపంచ సవాళ్లని ఎదుర్కొంటున్న ఈ కాలంలో ఇది అవసరం. విద్యాబోధన, సమాచారాన్ని బదిలీ చేయడానికి మాత్రమే కాకుండా తార్కికం, ఉత్సుకత, చురుకైన పాత్ర పెంపొందించేదిగా ఉండాలి. తరగతి గదిలో ఈ ప్రక్రియ వీలైనంత వేగంగా ప్రారంభం కావాలి. సాంకేతికత ఆలోచనా సామర్థ్యాన్ని మొద్దుబారుస్తోంది. 'ఎఐ ఆధారిత, సోషల్‌మీడియా తప్పుడు సమాచారాలు సరిగ్గా ఆలోచించే, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మొద్దుబారిస్తోంది' అని ఆ(స్ట్రేలియాలోని ఫ్లిండర్స్ విశ్వవిద్యాలయ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ జేక్ రాబిన్సన్ ఆ పత్రంలో పేర్కొన్నారు. 'డిజిటల్ తప్పుడు సమాచార ప్రవాహాలు ప్రజారోగ్యానికి హాని కలిగిస్తాయ'నికూడా ఆయన హెచ్చరిస్తున్నారు. రాబిన్సన్ అభిప్రాయం ప్రకారం ఆ పరిణామా లు ఇప్పటికే కనిపిస్తున్నాయి. పెరుగుతున్న అసత్య ప్రచారాలు, పేలవమైన వివేచన, వ్యాక్సిన్ల నుండి వాతావరణ మార్పు వరకు పలు అంశాలపై శాక్ష్మ్యయ ఆధారాలని తిరస్కరించడం బాగా పెరిగింది. విమర్శనాత్మక ఆలోచనల గురించి రాబిన్సన్ ఇలావివరించారు.'ఎందుకు' అని అడగడం దీని ప్రాథమిక లక్షణం. అంటే సాక్ష్యాలతో కూడిన వివరణలని డిమాండ్ చేసే అభ్యసనం ఇప్పుడు విద్యావ్యవస్థలో కావాలి. ఈ అభ్యసనం తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలు, సోషల్ మీడియా ఒత్తిళ్లకి వ్యతిరేకంగా ఒక కవచంలా ఉంటుందని ఆయన అభివర్ణించారు.

మైక్రోబయోలజిస్టులు ఈ విషయంలో ఎందుకు ముందున్నారంటే విద్యావ్యవస్థలో సూక్ష్మజీవశాస్త్ర నిపుణుల చొరవ వింతగా అనిపించవచ్చు. అయితే కనిపించే సంఘటనలు, గుర్తుంచుకున్న సమాచారంపై దృష్టి సారించే అధ్యయనాల మాదిరి కాకుండా ఈ శాస్త్రం భిన్నమైంది. సూక్ష్మ జీవులు, వైరస్‌లు, ప్రత్యక్షంగా గమనించ లేనివి, దూరదృష్టి గల పరిణామాలని కలిగి ఉన్న పర్యావరణ ప రస్పర చర్యలపై తర్కించ డాన్ని ఇది విద్యార్థులకి నేర్పుతుంది. అంటే కనిపించని వైరస్‌లు వ్యాధిని ఎలా వ్యాప్తి చేయగలవో.. అలాగే అల్గోరిథమ్‌లు, ఆన్‌లైన్ అసత్య ప్రకటనల వ్యాప్తి, కనిపిం చని శక్తులుగా మారి ఆలోచనలని, ప్రవర్తనలని రూపొందిస్తాయని పిల్లలు అర్థం చేసుకోవచ్చు. ఈ పద్ధతిని సూక్ష్మ జీవుల నుండి అల్గోరిథంల వరకు 'ఇంటర్నేషనల్ మైక్రోబయాలజీ లిటరసీ ఇనిషియే టివ్' రూపొందించిన విద్యావేదిక మైక్రోచాట్స్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యవేక్షిస్తున్నారు.

ఈ విధానంలో ఆహార క్షీణత, పరిశుభ్రత, కిణ్వప్రక్రియ, వ్యాధి ప్రసారం వంటి రోజువారీ భావనలని బోధిస్తారు. 'ఈ అనుభవాలని విద్యార్థులు తార్కికతకి అనుసంధానించడం వల్ల వారిలో విమర్శానాత్మక ఆలోచనలు పెరు గుతాయి.

ఈ ప్రభావం వాళ్లని అంత తేలికగా అసత్యాల వైపు ఆలోచించనీయదు. ఈ డిజిటల్ యుగంలో ఇది కీలకమైన నైపుణ్యంగా ఉండాలి' అని శాస్త్రవేత్తలు అభిప్రా యపడుతున్నారు.

**భారతదేశంలో ఇది అవసరం:** భారతదేశం వంటి ప్రపంచ దక్షిణ దేశాల్లో ఈ మార్పు అత్యంత ముఖ్యమైనదని శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. 'ఇక్కడ సైన్స్ విద్య తరచూ భావనాత్మక అవగాహన కంటే కంఠస్థం చేయ డానికే ప్రాధాన్యత ఇస్తుంది. తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న ఈ కాలంలో తార్కిక జ్ఞానంతో, విమర్శానాత్మక ఆలోచనలతో శిక్షణ పొందిన పిల్లలు అంత త్వరగా ప్రలోభాలకి గురికారు'.

**చిన్న వయసులో ఈ శిక్షణ సాధ్యమేనా!:** పాఠ్యపుస్తకాలని తిరిగి రాయడానికి బదులుగా 'ఏం ఆలోచిచాలి?' 'ఎలా ఆలోచించాలి?' అనే దాని వైపు దృష్టి మరల్చడమే దీనికి పరిష్కారం అని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వయసుకి తగిన అ భ్యాస అనుభవాలు, పిల్లలు అడిగే ప్రశ్నలకి వివరాణాత్మక సమా ధానాలు, అలవాట్లు వంటి వాటి ద్వారా ఈ ఆలోచనలని పెంపొందించు కోవచ్చని వారు నమ్ముతున్నారు. విమర్శానాత్మక ఆలోచన - ప్రజారోగ్యం: ఈ విధానం విద్యార్థులని బూటకపు వార్తల నుండి రక్షించగలదా? సోషల్ మీడియా ఒత్తిడిని ఎదుర్కొనగలదా? 'కఠిన' శాస్త్రల వైపు మళ్లించ గలదా? అని త ల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యపోవచ్చు. అయితే ఈ ప్రశ్నలకి శాస్త్రవేత్తలు 'అవును' అని సమాధానం చెబుతున్నారు.ప్రశ్నించడానికి, విమర్శానాత్మకంగా విశ్లేషించడానికి, ఊహించుకోవ డానికి, సానుభూతి చూపడానికి వీలు కల్పించే సామర్థ్యాలని పిల్లల్లో అభివృద్ధి చేయాలి. ఇప్పుడు విద్యాపరమైన లగ్జరీ కంటే ప్రజారోగ్య అత్యవసరానికి ఈ 'విమర్శానాత్మక ఆలోచన' కీలకం అని శాస్త్రవేత్త లు నొక్కి చెబుతున్నారు. కల్పిత కథనాల ఈయుగంలో ఈ ఆలోచ నను పరిశుభ్రతతో సమానంగా చూడాలి. ఇది మానసిక, సామాజిక, పౌర ఆరోగ్యానికి అవసరమైన ప్రాథమిక రక్షణచర్య' అని శాస్త్రవే త్తలు విశ్వసిస్తున్నారు. ఈ విశ్లేషణాత్మక సమాచారం తెలుసుకున్న తరువాత 2025లో గ్రామీణ బీహార్‌లో జరిగిన'అమెరికన్ పొలిటికల్ సైన్స్ రివ్యూ అధ్యయనం'లో తేలిన విషయాలని ఒకసారి చూద్దాం.ఈ సర్వేలో వేలాదిమంది టీనేజ్‌వి ద్యార్థులు పాల్గొన్నారు. వారిలో సగానికి కంటే ఎక్కువ మందిపిల్లలు భూతవైద్యం పాముకాటుని నయం చేస్తుందని నమ్మ్మ తున్నారు. 60శాతం కంటే ఎక్కువమంది ఆవు మూతం కోవిడ్-19నిఅరికడుతుందని విశ్వసిస్తు న్నారు. అనైతిక నమ్మకాలు, తప్పుడు ఆరోగ్య సమాచారం ఎంత వేగంగా విస్తరిస్తుందో అనడానికి ఇదే ఉదాహరణ. భార తదేశ యువత లో ఎక్కువమంది ఈధోరణుల్లో ఉండడంస మాజానికి,దేశానికి మంచిది కాదు.


# తమిళ నాట పొలిటికల్ హీట్

చెన్నై: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయమే ఉంది. ఇప్పుడిప్పుడే పొలిటికల్ సమీకరణాలు ఊహించని విధంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హీరో విజయ్ టీవీకే పార్టీపై ఓ అంచనాకు రాలేకపోతున్నాయట ప్రధాన పార్టీలు. మామూలుగా విజయ్ టీవీకే పార్టీకి పూర్తి స్థాయి రాజకీయ నిర్మాణం లేదు. బూత్ స్థాయి కేడర్ లేదు. అనుభవజ్ఞులైన రాజకీయ నేతల బృందం లేదు. విజయ్ తర్వాత చెప్పుకోదగ్గ మాస్ లీడర్ లేడు. అయినా సర్వేలు మాత్రం టీవీకేకు15 నుంచి 20 శాతం వరకు ఓట్ షేర్ వచ్చే అవ కాశం ఉందని చెప్పడమే ప్రధాన పార్టీలకు మింగుడుపడడంలేదు. అంతేకాదు ఉత్తర తమిళనాడులో వీసీకే, పీఎంకే ఓట్లలో చీలిక రావడం జరిగితే పెద్ద పార్టీలకూ నష్టం తప్పదని విశ్లేషకులు చెబుతు న్నారు. అందుకే డీఎంకే, ఏఐఏడీఎంకే రెండూ జాగ్రత్తగా పరిస్థితిని గమనిస్తున్నాయి. అలాగే కమ్యూనిటీ ఓట్ల పరంగానూ టీవీకే పార్టీ ప్రభావం కనిపిస్తోందన్న విశ్లేషణలు వస్తున్నాయి. మైనార్టీ ఓటర్లు ఎక్కువగా డీఎంకే వైపే ఉంటారని అంచనా. అయితే క్రిస్టియన్ ఓటర్లలో ఒక వర్గం విజయ్ పట్ల ఆసక్తిచూపుతోందన్న చర్చ జరుగుతోంది. దీనికి తోడు, మొదటిసారి ఓటు వేయబోయే యువత, పట్టణాల్లో సోషల్ మీడి యాలోచురుగ్గా ఉండే యువకులు, విజయ్ సభలకు తండోపతం డా లుగా తరలిరావడం కూడా ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నాయి.ఇక్కడే రాజకీయ పార్టీలకు అసలు సవాల్ ఎదురవుతోంది. డీఎంకేకు ఏఐఏడీ ఎంకేతో రాజకీయంగా ఎలా పోరాడాలో తెలుసు. బీజేపీతో ఎలా వ్యవహరించా లో తెలుసు. కానీ రాజకీయాన్ని ఒక ఈవెంట్‌లా చూసే ఓ వర్గాన్ని ఎలా ఎదుర్కోవాలో మాత్రం అర్థం కావడం లేదు. కరూర్‌లో విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట తర్వాత ఇది స్పష్టంగా కనిపిం చింది. ఇతర పార్టీల సభల్లో జరిగే ఘటనలపై వెంటనే చర్యలు తీసుకునే ప్రభుత్వం, కరూర్ ఘటనలో మాత్రం రియాక్షన్ చాలా లేట్‌గా కనిపించింది. కారణం విజయ్ పార్టీపై ఓ అంచనాకు డీఎంకే రాకపోవ డమే కారణమంటున్నారు విశ్లేషకులు.మామూలుగా విజయ్ సభలకు వచ్చే జనాలు పొలిటికల్ ఇంట్రస్ట్‌తో రావడంలేదు. ఆయనను చూడడానికి మాత్రమే వస్తున్నారు. దగ్గరగా ఉండాలని, వీలైతే ఫోటోలు, గ్రూప్ తీసుకోవాలన్న ఆరాటంతో వస్తున్నారే తప్ప, మరో కారణం లేదన్నది విశ్లేషకుల మాట. వారి మాటల్లో చెప్పాలంటే విజయ్ సభలు, లీడర్-క్యాడర్ సంబంధంగా కాకుండా,హీరో -ఫ్యాన్ మధ్య సంబంధమే.అది భావోద్వేగంతో మొదలై, జనసమూహంగా మారుతోంది. విజయ్ రాజకీయాల్లోకి సిద్ధాంతాలతో అయితే రాలేదు. ఒక భావోద్వేగంతో మాత్రమే వచ్చారంటున్నారు విశ్లేషకులు. ఇప్పుడిదే తమిళనాడు రాజకీయాల్లో పెద్ద చర్చ గామారింది. అయితే విజయ్ పార్టీ మాత్రం జనసందోహాన్ని చూసి ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. ఇక్కడ మరో ఇంట్రస్టింగ్ పాయింట్, విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలు. ఓవైపు రాబోయే ఎన్నికల్లో టీవీకే పార్టీదే విజయమని చంద్రశేఖర్ చెబుతూనే, కాంగ్రెస్‌తో కలిస్తే చరిత్ర సృష్టిస్తారని చెప్పడం కొసమెరుపు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది, సంప్రదాయం ఉంది, వారసత్వం ఉంది.కానీ ఇతర పార్టీలకు మద్దతు ఇస్తూ వచ్చిందనే కారణంతో క్రమంగా తన రాజకీయ బలం కోల్పోయింది. మరోసారి చరిత్ర సృష్టించే అవకాశంఉందని టీవీకే అధినేత విజయ్ తండ్రి చంద్రశేఖర్ అంటున్నారు.విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలపై తమిళనాడులో పెద్ద చర్చైతే జరుగుతోంది. మరోవైపు విజయ్ సినిమాల్లోనే హీరోఅని, రాజకీయాల్లో తాము హీరోలమంటున్నారు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి. కరూర్ ఘటనలో 41మంది చనిపోయారని, వారంతా విజయ్‌ను చూడటానికి మాత్రమే వచ్చారు కానీ, ఆయన రాజకీయ సిద్ధాంతాలు నచ్చికాదన్నారు పళనిస్వామి. 'అభిమానులు తండోపతండాలుగా రావచ్చు. అలాగని అతను రాజకీ యాల్లోహీరో కాదు.జనానికి సేవ చేయాలన్నా, జనం రావాలన్నా నాతోనే సాధ్యం. టీవీకే పార్టీలా నేను పొత్తుల కోసం అటు ఇటు పరుగెట్టడం లేదు.'అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి స్పష్టం చేశారు. మొత్తానికి టీవీకే విజయ్ పార్టీ తమిళనాడు రాజకీయాల్లో గెలిచినా, ఓడినా ప్రభావం మాత్రం ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. మరి చూడాలి పొత్తుల రాజకీయంలో విజయ్ సింగిల్‌గా దిగుతాడా, మింగిలవుతాడా అన్నది వేచి చూడాలి..!

# రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక మార్పులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాల నాటి పాత పద్ధతులకు ప్రభుత్వం స్వస్తి పలికింది. సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో అధికారులు ఎత్తైన గద్దెలపై కూర్చునే సంప్రదాయాన్ని రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై అధికారులు సామాన్యుల తరహాలోనే నేలపై టేబుల్, కుర్చీ వేసుకుని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. అ ద్దె భవనాల్లో నడుస్తున్న కార్యాలయాలను తక్షణమే ప్రభుత్వ భవనాల్లోకి తరలిం చాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ఇప్పటికే గద్దెలను తొలగిం చి, సొంత భవనాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేశారు. తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రే షన్ల శాఖలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాత సంప్రదాయాలకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల హోదాను ప్రదర్శించే గద్దె సంప్రదాయాన్ని రద్దు చేయడంతోపాటు.. అన్ని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకేతరలించాలని నిర్ణయించింది. ప్రజలకు, అధికా రులకు మధ్య దూరాన్ని తగ్గించి పారదర్శకమైన పాలన అందించడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం.రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ కూర్చునేచోట ఒక ఎత్తైన గద్దెను నిర్మించి..దాని చుట్టూఎరుపు రంగు వస్త్రం కప్పడం బ్రిటిష్ కాలం నాటి ఆచారంగా వస్తోంది. డాక్యుమెంట్ల పరిశీలన సమయంలో అధికారులు ఎత్తులో కూర్చోవడం వల్ల సామాన్య ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై స్పందించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హన్మంతు, రెండు వారాల క్రితమే కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇకపై సాధారణ టేబుల్, కుర్చీ వేసుకుని నేలపైనే కూర్చొని విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఇప్పటికే ఈ గద్దెలను తొలగించారు. రాష్ట్రవ్యా ప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వల్ల ఖజానాపై భారీగా భారం పడుతోంది. దీనిని నివారించేందుకు ఇకపై ఏ శాఖా కార్యాలయం కూడా అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబా ద్ అర్బన్, రూరల్, బోధన్, భీమ్‌గల్ వంటి పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే నడుస్తున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ భవనాలను కేటాయించాలని జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన ఇప్పటికే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భవనాల్లోకి మారడం వల్ల కేవలం అద్దె ఆదా అవ్వడమే కాకుండా.. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించే వీలుంటుంది. పార్కింగ్ సమస్యలు, వెయిటింగ్ హాల్స్ లేకపోవడం వంటి ఇబ్బందులకు తావుండదు. నిజామాబాద్ అర్బన్ వంటి కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ.. డిజిటల్ సేవలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. కార్యాలయాల తరలింపు పూర్తయితే సామాన్యులకు సేవలు మరింత వేగంగా అందుతాయని భావిస్తున్నారు.

# గిరిబిడ్డలకు నీటి గోస..!




**వాంకిడి,తెలంగాణ దిశ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గణేష్‌పూర్, రాజుల్‌గూడ గ్రామాల్లో వేసవికాలం కంటే ముందే గిరిజనులను తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఆయా గ్రా మాల్లో ఉన్న మిషన్ భగీరథ మంచినీటి పథకాలు ఏడాదిగా పనిచే యడం లేదు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ మంచినీటి పథకాలు కూడా పనిచేయడం లేదు. కొన్ని చోట్ల సోలార్ బ్యాటరీలు చెడిపోగా, మరికొన్ని చోట్ల సక్రమ ంగా నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో గ్రామాల్లో మంచినీటి పథకా లు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఉన్న చేతిపంపుల నుంచి కూడా సరిపడా నీరు రావడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.మంచినీటి పథకాలకు మరమ్మతులు చేయించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీంతో తప్పేది లేక ఎండ్లబండ్ల పై ఇంటి రోజువారీ అవసరాల కోసం సమీపంలోని వాగు నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని ఆ గ్రామాల గిరిబిడ్డలు వాపోతున్నారు. నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న గిరి గ్రామాల్లోనే ఈ పరిస్థితి ఉంటే.. మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు. బీము గణేష్‌పూర్ గ్రామస్తుడు మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్న మంచినీటి పథకాలు ఏడాదిగా పనిచేయడం లేదు.మంచినీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు చెప్పినా స్పందన లేదు. దీంతో వాగు నీటినే తెచ్చుకుని వినియోగిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామానికి శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించాలి.

# అమరావతి చట్టబద్దతకు లైన్ క్లియర్

హైదరాబాద్,తెలంగాణ దిశ:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్ అయింది. ఈ ఫైల్‌కు కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఆమోద ముద్ర వేసింది. ఇక న్యాయశాఖ, పట్టణాభివృద్ధిశాఖలతో పాటు మరో రెండు శాఖల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం కేంద్ర కేబినెట్ ముందుకు రానుంది అమరావతి రాజధాని బిల్లు. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతుంది. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్ర రాజధానిగా ఏ ప్రాంతం ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికా రం. ఇందుకు అనుగుణంగా అమరావతిని ఎంపిక చేసి, 2014లో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు కూడా జరిగాయి. ఏపీలో పాలనా మార్పుతోజాప్యం జరిగింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి పక్కకు పోయి మూడు రాజధానుల అంశం తెరమీదికివచ్చిందిమళ్లీ 2024లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో మరోసారి అమరావతిని రాజధానిగా ప్రకటించి పూర్తి స్థాయి చట్టబద్దత కల్పించా లని కేంద్రాన్ని కోరింది.ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా.. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ కోరింది. విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటురెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడవు ముగియడంతో ఏపీకి ప్రత్యేక శాశ్వత రాజధానిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ కోరింది. 2024 జూన్



2న హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడవు ముగిసినందున..ఆరోజు నుంచే అమరావతిని రాజధానిగా ప్రకటించా లని కేంద్రాన్ని కోరింది రాష్ట్రప్రభుత్వం. దీంతో విభజన చట్టానికి నోడల్ ఏజెన్సీగా ఉన్న కేంద్ర హోం శాఖ అమరావతిని రాజధానిగా ప్రకటించే ందుకుచర్యలు మొదలు పెట్టింది. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి హోం శాఖ అభిప్రాయలు కోరింది.గత ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతిపై గందరగోళం ఏర్పడింది. దీంతో భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా రాజధాని మారకుండా ఉండాలంటే పార్లమెంట్ చట్టబద్దత ఉండాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈబిల్లు ఆమోదం పొందితే ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి శాశ్వత పరిష్కారం లభించినట్లే. ఎన్డీఏ ప్రభుత్వానికి ఉభయసభల్లో పూర్తి మెజారిటీ ఉండటంతో బిల్లు ఆమోదం లాంఛనమే.

# అట్లీ కాంబో వార్తలతో పెరిగిన హైప్



మెగా బ్రదర్ నాగబాబు వారసుడిగా 'ముకుంద' సినిమాతో టాలీవుడ్‌లో హీరోగా ఎంట్రీ ఇచ్చిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆ తరువాత కూడా మాస్ మూసలో ఇరుక్కుపోకుండా విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిర్మించుకున్నాడు. కమర్షియల్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక కథలను స్వీకరించడం ద్వారా యువ హీరోల్లో తనదైన స్థానాన్ని ఏర్పరుచుకున్నాడు. అయితే గత కొంతకాలంగా వరుస పరాజయాలు ఎదురవ్వడంతో వరుణ్ తేజ్ కెరీర్‌పై ఒత్తిడి పెరిగిందనే అభిప్రాయాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మార్కెట్, ఇమేజ్ పరంగా కూడా కొంత ప్రభావం పడిందనేటాక్ నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే మళ్లీ సక్సెస్ ట్రాక్‌లోకి రావాలనే సంకల్పంతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్టుల ఎంపికలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. కెరీర్‌ను మలుపుతిప్పే బలమైన హిట్ కోసం ఆచితూచి కథలను పరిశీలిస్తున్నాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వినిపిస్తున్న ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో వరుణ్ తేజ్ సినిమా చేయబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. 'జవాన్' వంటి భారీ బ్లాక్‌బస్టర్‌తో బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అట్లీ ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో తెరకెక్కుతోందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత వరుణ్ తేజ్‌తో సినిమా చేయాలని అట్లీ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వరుణ్ కోసం ఇప్పటికే ఓ పవర్‌ఫుల్ కమర్షియల్ యాక్షన్ కథ సిద్ధం చేశారనే ప్రచారం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబినేషన్ నిజమైతే వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక ప్రకటన రాకపోయినా ఈ వార్త వరుణ్ మార్కెట్‌పై మళ్లీ పాజిటివ్ బజ్ తీసు కొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నాడు. హారర్ కామెడీ జానర్‌లో, కొరియన్ టచ్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.

# జూలై బరిలోకి చిరంజీవి..





'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.360 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈభారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరు ఇప్పుడు తన తదుపరి సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'విశ్వంభర'ను వెండితెరపైకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్ పనుల వలన ఆలస్యం అవుతూ వస్తుంది.

అయితే ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులు తుది దశకు చేరుకోవడంతో, జూలై తొలి వారంలో ముఖ్యంగా జూలై 9 లేదా 10వ తేదీన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఈ విషయంపై ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో చిరంజీవి కూడా సానుకూలంగా స్పందిస్తూ, జూలైలో సినిమా వచ్చే అవకాశముందని ధృవీకరించినట్లు తెలుస్తుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ సుమారు రూ. 75కోట్ల వరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

# శ్రీలీల రచ్చ..



పెల్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన శ్రీలీల చాలా తక్కువ సమయంలోనే యూత్‌లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అందం, ఎనర్జిటిక్ డ్యాన్సులు, చురుకైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె వరుస అవకాశాలను అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో పాటు యువ హీరోల సరసన కూడా నటిస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల శ్రీలీల ఓ విద్యాసంస్థ కార్యక్రమంలో పాల్గొని మరోసారి వార్తల్లో నిలిచింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైంది. విద్యార్థులతో కలిసి స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తూ, వారితో సరదాగా ముచ్చటిస్తూ అందరినీ ఉత్సాహపరిచింది. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఈ ప్రాంతానికి ఎప్పుడో వచ్చానని, మళ్లీ రావడం ఆనందంగా ఉందని తెలిపింది.

చదువుతో పాటు లక్ష్యాలను కూడా స్పష్టంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించిం ది. స్టేజ్‌పై మాట్లాడుతున్న సమయంలో విద్యార్థులు డ్యాన్స్ చేయమని కోరగా, శ్రీలీల సరదాగా స్పందించి అందరినీ నవ్వుల్లో ముంచె త్తింది. ఆమె చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనె టిజన్లలో చర్చనీయాం శమయ్యాయి. అభిమానులు ఆమె హ్యూమర్ సెన్స్‌ను మెచ్చుకుం టున్నారు. అయితే తే డ్యాన్స్ చేయమని కింద ఉన్న అబ్బాయిలు గట్టిగా అరవడంతో శ్రీలీల స్పందిస్తూ.."నిజంగా పెళ్ళాన్ని అడిగినట్లు అడిగారు..డ్యాన్స్ చేద్దాం.. కమాన్" అని అనడంతో పిల్లలు డ్యాన్స్ వేసి చప్పట్లు కొట్టారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.

# సినిమా


## ఐశ్వర్యరాయ్ తొలి సంపాదన ఎంతో తెలుసా?



భారతీయ చలనచిత్ర రంగాన్ని ఓ ఊపు ఊపిన హీరోయిన్లలో ఐశ్వర్య రాయ్ ఒకరు. ఎన్నో ఏళ్ల పాటు ఆమె బాలీవుడ్ లో అగ్ర తారగా కొనసాగారు. ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తన జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగిన ఐశ్వర్య ప్రయాణం మాత్రం చాలా సాధారణంగా మొదలయింది. ఓ ఇంటర్వ్యూలో నిర్మాత శైలేంద్ర సింగ్ మాట్లాడుతూ ఐశ్వర్య కెరీర్ తొలి రోజుల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అప్పటికి ఐశ్వర్య వయసు 18 లేదా 19 ఉంటుందని... తన తల్లిదండ్రులతో కలిసి మెరైన్ డ్రైవ్ లో తమను కలవడానికి రాత్రి 8.30 గంటల సమయంలో వచ్చిందని ఆయన తెలిపారు. తమ మొదటి మూడు ప్రకటనలను ఆమె కేవలం రూ. 5 వేల రూపాయలకే చేసిందని చెప్పారు.ఐశ్వర్య తొలి యాడ్ ను ముకేశ్ మిల్స్ లో చిత్రీకరించారని, కలబంద హెయిర్ ఆయిల్ కు ఐశ్వర్య మరో యాడ్ చేసిందని, అర్జున్ రాంపాల్ తో కలిసి మరోయాడ్ లో నటించిందని శైలేంద్ర సింగ్ తెలిపారు. ఐశ్వర్య ఎంతో వినయంగా ఉండేదని... అదే ఆమె కెరీర్ కు అద్భుతమైన పునాది వేసిందని చెప్పారు.1994లో మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న ఐశ్వర్య... అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చుకుంది. ఆ తర్వాత బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఆమె... వెనుదిరిగి చూసుకోలేదు. అందంతో పాటు, మంచి నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన ఐశ్వర్య... ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.

# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు..?!

## తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు..!



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే,గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమ ని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు.

అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికిదూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.గాయని చిన్మయిగురించి మాట్లాడుతూ..ఆమెవేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలనిసూచించారు.పరిశ్రమలోవేధింపులు ఉన్నమాట వాస్తవమే అని, కానీటాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయనపేర్కొన్నారు. ఎవరికైనా సమస్యవస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# 'బోర్డర్ 2' దూకుడు..




బాలీవుడ్‌లో క్లాసిక్ వార్ డ్రామాగా నిలిచిన 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్రను కొనసాగిస్తోంది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియడ్ వార్ డ్రామా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. దేశభక్తి భావోద్వేగాలు, యుద్ధ సన్నివేశాల భీకరత,సాంకేతిక నైపుణ్యం ఈ చిత్రాన్ని భారీ హిట్ దిశగా నడిపిస్తున్నాయి. సినిమా కీలక మైలురాయిని అందుకుంది. భారీ వసూళ్లను నమోదు చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోం ది. రెండో ఆదివారం ఒక్కరోజే సుమారు రూ.24.22 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడంతో ఈ చిత్రం భారత్‌లో ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగాఈ సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ.301.89 కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. అయితే అసలైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. వారాంతపు హైప్ తర్వాత సోమవారం నుంచి కలెక్షన్లు తగ్గే అవకాశం ఉండటంతో, దీర్ఘకాలంలో సినిమా ఎంత స్థాయిలో రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయినప్పటికీ మొదటి రెండు వారాల్లోనే ఈ స్థాయి వసూళ్లు సాధించడం 'బోర్డర్ 2'కు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ చిత్ర విజయోత్సాహంలోనే మేకర్స్ మరో కీలక ప్రకటన చేశారు. 'బోర్డర్ 3' ను కూడా అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. టీ-సిరీస్ ఫిల్మ్స్ మరియు జెపి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహన్ శెట్టి, మోనా సింగ్, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో 'బోర్డర్' ఫ్రాంచైజీపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. మొత్తంగా చూస్తే, దేశభక్తి కథాంశంతో వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతూ, వరుస రికార్డులు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకా ఎలాంటి మైలురాళ్లు చేరుకుంటుందో అనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215